RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 75 పేజీలు: 08 శనివారం30 ఆగస్టు 2025





# యూరియా కొరతకు చెక్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక నిర్ణయాలు ప్రకటించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. వచ్చే రెండు రోజుల్లో గద్వాల్, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి సుమారు 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనుంది.అదనంగా సెప్టెంబర్ మొదటి వారంలో గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి 29,700 మెట్రిక్ టన్నుల సరఫరా వస్తుందని తెలిపారు. సరఫరా ఆధారంగా ఆదిలాబాద్, వరంగల్, జడ్చర్ల, గద్వాల్, మిర్యాలగూడ, సనత్ నగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు ఎరువులు పంపిణీ కానున్నాయి. అక్కడి నుంచి జిల్లా డిమాండ్‌ను బట్టి రైతులకు సరఫరా చేస్తారు. దీనివల్ల ఈ ఏరియాలోని రైతులకు యూరియా కొరత తీరనుందన్నారు

# బంగాళాఖాతంలో మరో 2 అల్పపీడనాలు

## వాతావరణ శాఖ వార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భారీ వర్షాల కారణంగా ఇప్పటికే అతలాకుతలం అవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు ఐ ఎం డి బ్యాడ్ న్యూస్ అందజేసింది.ఉత్తర బంగాళాఖాతంలో సెప్టెంబర్ మూడు నాటికి మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి ఒడిశా, బెంగాల్ తీరాల మీదుగా సెప్టెంబర్ 5 నాటికి వాయుగుండంగా బలపడుతుందని పేర్కొన్నారు. అటు సెప్టెంబర్ రెండో వారంలో వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.

## కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి



ప్రజా గొంతుక డెస్క్ మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు.

## కేసీఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారనిమాజీ మంత్రి కే.తారకరామారావు విమర్శించారు. కాగ్ నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని గుర్తుచేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తున్నదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు



## సినిమా నా బలం..



ప్రజా గొంతుక డెస్క్ సినిమాలే తన బలమని, రాజకీయాల్లో నిలదొక్కుకొని నాయకుడిగా రాణించడానికి 50 శాతం సినిమా నేపథ్యమే కారణమని పవన్ కల్యాణ్ అన్నారు. “కార్యకర్తలు కింద బలంగా ఉంటే, నాయకుడు శిఖరంపై ఒక్కడే ఉంటాడని పిరమిడ్ సిద్ధాంతం చెబుతుంది. అనేక పరీక్షలు ఎదుర్కొన్నానని, అవమానాలు భరించానని పవన్ అన్నారు.

## డబుల్ డెక్కర్ బస్సులు ప్రారంభించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ విశాఖలో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను శు క్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు మొత్తం 16 కి.మీ మేర పర్యాటక బస్సులు తిరగనున్నాయి.ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా బీచ్‌లను మారుస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. విశాఖను రాజధాని చేస్తామని గత పాలకులు అంటే అవసరం లేదని తీర్పిచ్చారని పేర్కొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం30 ఆగస్టు 2025

## గణేష్ నవ రాత్రి ఉత్సవాలో పాల్గొన మేడ్చల్ జిల్లా భాజపా నాయకులు.గాలి సంపత్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ప్రగతీనగర్, అంజనాద్రి నగర్ ఎక్స్టెన్షన్, సాయి బృందావన కాలనీలలోని వివిధ కాలనీవాసుల ఆహ్వానం మేరకు మేడ్చల్ జిల్లా భాజపా నాయకులు గాలి సంపత్ యాదవ్ గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఆ గణనాధుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.తదుపరి బాలాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధుని నవరాత్రి వేడుకల్లో సతీ సమేతంగా ప్రత్యేక పూజ నిర్వహించిన మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్ పాల్గొనడం జరిగినది అనంతరం సంపత్ యాదవ్ మాట్లాడుతూ.. విఘ్నాలు తొలగించే వినాయకుడు గణాధిపత్యం పొందిన రోజైనా వినాయక చవితి సందర్భంగా అన్ని విఘ్నాలను తొలగించి తెలుగు ప్రజలందరికీ శుభాలను చేకూర్చే ఆదిదేవునిగా విగ్నేశ్వరుడు హిందూమత సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు అందుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి డొంకెన రవీందర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు తోట నరేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, ఆర్ఎస్ఎస్ వెంకటేష్, ఏబీవీపీ వేణుమాధవ్, సాయి బృందావన కాలనీ అధ్యక్షులు కడుధుల శ్రీకాంత్, బిజెపి నాయకులు హరికృష్ణ, వివిధ కాలనీల పెద్దలు సోదరా, సోదరీమణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ పూజా కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది.





## గుండు పిన్ను పై బ్రహ్మోస్ గణ నాథుడు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 29 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గణపతి నవరాత్రుల సందర్భంగాజగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గౌరవ డాక్టరేట్ గ్రహీత గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన కళాకారుడు డాక్టర్ గుర్రం దయాకర్ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన గణపతిని తయారు చేస్తుంటాడు ఈ సంవత్సరం కూడా వినాయక చవితి నీ పురస్కరించుకునిశత్రుదేశం మన అమాయక పౌరులపై దాడికి ప్రతిదాడిగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా శత్రుదేశంపై భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ మిసైల్ భారతదేశం యొక్క శక్తిని ప్రపంచానికే చాటి చెప్పింది అందుకని ఈసారి గుండు పిన్నుపై గణపతి, అతని చేతిలో బ్రహ్మోస్ మిసైల్ పట్టుకున్నట్టు తయారు చేశాను తయారీకి 12 గంటల సమయం పట్టింది అని తయారీకి గుండు పిన్ను , నైలాన్ మైనము పెన్సిల్ కలర్స్ వాడడం జరిగింది అని గుర్రం దయాకర్ తెలిపాడుఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి గణపతి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపాడు



## అనుముల గ్రామంలో గణేష్ మండపం వద్ద విషాదం

విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై బాలుడు అక్కడికక్కడే మృతి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:29 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల గ్రామం,కె.వి. కాలనీ లోని గణేష్ మండపంలో దురదృష్టకర ఘటనచోటుచేసుకుంది.దండెం మణికంఠ (11 సంవత్సరాలు) విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రజలకు సూచనలు:మండపాలలో విద్యుత్ పనులు ఎలక్ట్రిషియన్ ద్వారానే చేయించాలి.తెగిన,బహిర్గతమైన వైర్లు వాడకూడదు.పిల్లలను విద్యుత్ పరికరాలకు దగ్గరికి అనుమతించవద్దు. గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని హాలియా పోలీస్ వారు విజ్ఞప్తి చేస్తున్నాం



## మర్డర్ కేసు ఛేదించిన నల్గొండ పోలీసులు...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:29 నల్గొండలో జరిగిన మర్డర్ కేసును వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బృందం 24 గంటలు గడవకముందే ఛేదించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీ క్లీనర్ షేక్ సిరాజ్, రమేశ్ను హత్య చేసినట్లు డి.ఎస్.పి శివరాంరెడ్డి వెల్లడించారు. సిరాజ్ రోజూ పడుకునే ప్లేస్లో రమేశ్ పడుకోవడంతో కోపోద్రిక్తుడైన సిరాజ్ బండరాళ్లతో కొట్టి హత్య చేశాడన్నారు. కేసు ఛేదించిన బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.



## బీసీలకు జనాభా ప్రతిపాదికన అవకాశం కల్పించండి

కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజూజ్ కి బహిరంగ లేఖ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల శుక్రవారం కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజూజ్ కి బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బహిరంగ లేక వ్రాసినారు దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే న్యాయవ్యవస్థలో బీసీలు కేవలం రెండు శాతం మాత్రమే ఇది కాదా బీసీలపై వివక్ష అని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా అడుగుతున్నాం 2018 నుండి వివిధ హైకోర్టులలో 604 మందిని న్యాయమూర్తులుగా నియమిస్తే అందులో 458 మంది అగ్ర కులాల వారే బీసీలు 72 మంది మాత్రమే బీసీల జనాభా ప్రతిపాదికన 300 మంది న్యాయమూర్తులుగా ఉండవలసిన స్థానంలో కేవలం రెండు శాతం మాత్రమే అంటే ఇది అన్యాయం కాదా అని అడుగుతున్నాం ఒకపక్క విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ అలాగే న్యాయవ్యవస్థలో మా జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికిని మాకు రావలసిన ప్రజాస్వామ్య బద్ధంగా వాట ఇవ్వకపోవడం బాధాకరం న్యాయవ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు, గజల్లి వెంకటయ్య శాఖపూరి భీమ్సేన్,వేముల అశోక్,చెలిమెల అంజయ్య,కీర్తి బిక్షపతి,అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల వలన రోడ్లు ధ్వంసం



వెంకటాపురం ఆగస్టు 29 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో గత కొన్ని రోజులుగా సిపిఎం పార్టీ ఇసుక ర్యాంపుల వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని వాటి మరమత్తులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నారు భద్రాచలం నుండి చర్ల, వెంకటాపురం వరకు ప్రధాన రహదారి, (రోడ్డు) మరమ్మత్తులు చేయించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇసుక లారీల వల్ల ధ్వంసం అయిన రోడ్డును నూతనంగా నిర్మించి సమస్యను పరిష్కరించాలని, ఎంపీ, ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం విడాలని,కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించడం జరిగింది .అధికారులు వచ్చేవరకు కచ్చితంగా హామీ ఇచ్చేవరకు భీష్మించి కూర్చున్న సిపిఎం నేతలు దుమ్ముగూడెం ప్రధాన రోడ్డు పై భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండల సిపిఎం నాయకులతో వందలాది మంది ప్రజలతో ప్రారంభమైన రాస్తారోకో. ఇకనైనా ప్రభుత్వం నిద్రమత్తు వదిలి ప్రజల ప్రాణాల పట్ల దృష్టి ఉంచి రోడ్లని మరమ్మతు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ చతిస్గడ్ రాకపోకలు నిలిపివేత



వెంకటాపురం ఆగస్టు 29 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్:ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండలంలోని టేకులగూడెం వాగు గుండా వరదనీరు 163వ జాతీయ రహదారి పైకి చేరి ముంపుకు గురైంది. ఫలితంగా తెలంగాణ–చత్తీస్గడ్ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాజేడు తహసీల్దార్, పేరూరు ఎస్ఐ, రెవిన్యూ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాగు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో రహదారిపై ఇరువైపుల వందలాది వాహనాలు నిలిచిపోయాయి. వెంకటాపురం, వాజేడు మండలాల వాగుల గుండా గోదావరి వరద నీరు చేరుతుండటంతో పల్లపు ప్రాంతాలు క్రమంగా ముంపుకు గురవుతున్నాయి. వెంకటాపురం సమీపంలోని గోదావరి పాయకు మరికాల, దానవైపేట లంకల నుంచి వరద నీరు పాలెం వరకు ప్రవహించి గోదావరిలో కలుస్తోంది. దీంతో దాదాపు 10 కిలోమీటర్ల పొడవునా గోదావరి లంకల మీదుగా రైతుల రాకపోకలు నిలిచిపోయాయి. వేలాది పశువులు పాయదాటి లంకలకు మేతకు వెళ్లకుండా కాపరులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## 108 ఎమర్జెన్సీ సిబ్బందికి వారం రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు మరియు పైలెట్లకు వారం రోజులపాటు ఎమర్జెన్సీ శిక్షణా కార్యక్రమం ఈరోజు ఎస్డిఎల్సి కెయూ అకాడమిక్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్య ప్రారంభించారు.ఎక్కడ ఆపద సంభవించినా ముందుగా గుర్తొచ్చేది 108 అంబులెన్స్.మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ,ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడిన ఈ సిబ్బంది ప్రశంసనీయం అని ఆయన అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ ప్రాధాన్యతను వివరించి, శతగాత్రులను ట్రైయాజ్ విధానంలో విభజించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి తక్షణ చికిత్స అందించాలని సూచించారు. అలాగే మెరుగైన వైద్య సేవల కోసం నిరంతర శిక్షణ అవసరమని చెప్పారు.ఉత్తమ ఎమర్జెన్సీ టెక్నీషియన్లకు స్టార్ అవార్డులు ప్రదానం చేశారు.నేషనల్ ఎమర్జెన్సీ లెర్నింగ్ సెంటర్ ట్రైనర్ గజేందర్ గారిని ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్,హనుమకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్,వరంగల్ జిల్లా మేనేజర్ భరత్ కుమార్, ములుగు జిల్లా మేనేజర్ రాజ్‌కుమార్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ఉద్యోగులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రుల్లో మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

నిజాంపేట్ ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ న్యూ శ్రీనివాస కాలనీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ లు ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో న్యూ శ్రీనివాస కాలనీ సభ్యులు మహేష్ యాదవ్, ప్రకాష్, వెంకన్న, వెంకటేశ్వర, వెంకటరామరాజు, రామ్ మోహన్ రావు, మధు, రామకృష్ణారెడ్డి, కరీం, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్

జగద్గిరిగుట్ట ఆగస్టు 29( ప్రజా గొంతుక )గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి యువజన నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పల్లా వెంకటరెడ్డి. గణేష్. వీరస్వామి. గణేష్ పటేల్. వీరాచారి. విట్టల్ ముదిరాజ్. బ్రహ్మచారి. మైలారం రాజు. హనుమంతు. తిరుపతి రావు. శివ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ వాతావరణం విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పాటు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులకు స్వచ్ఛ ఈవం హరిత విద్యాలయ రేటింగ్ స్వచ్ఛ విద్యాలయం అంశాలపై ఒకరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మప్రకాశ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఉనికిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛత,ఆరోగ్యకరమైన వాతావరణం పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులే పర్యావరణ భాగస్వాములుగా మారాలి అని అన్నారు.శిక్షణలో భాగంగా శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ నీరు,పారిశుద్ధ్యం, హరిత వనాల ఏర్పాటు, పునరుద్ధరించాల్సిన శక్తి వనరుల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఖేలో ఇండియా- స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు సాధించి భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం,హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో ఖో కేలో ఇండియా సెంటర్లో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా డివైస్ ఓ సురేష్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ఒక లెజెండరీ ఫీల్డ్ హాకీ ఆట గాడని, ఆయన తన అద్భుతమైన బంతి నియంత్రణకు ప్రసిద్ధి చెందాడని, అందుకే అతన్ని 'హాకీ విజార్డ్' లేదా 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని అన్నారు. ఆయన 1928, 1932,1936 ఒలింపిక్స్‌లో భారతదేశం వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. భారతదేశంలో హాకీకి స్వర్ణయుగంగా పరిగణించబడే కాలంలో, ధ్యాన్ చంద్ తన అద్భుతమైన గోల్స్,ఆట తీరుతో ప్రపంచవ్యాప్తంగా హాకీ క్రీడాకారుడిగా ప్రాచుర్యం పొందాడు. ఆయన జయంతి అయిన ఆగష్టు 29న భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖో ఖో కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల సందర్భంగా పూజల్లో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి

గాజులరామారం ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం - 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వాసుల కోరిక మేరకు గణపతి మండపం ఏర్పాటు కోసం విరాళం అందేజేసిన దాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం ముఖ్య అతిథులుగా పాల్గొని మండపాన్ని ప్రారంభించారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టీపీసీసీ మైనారిటీ విభాగం సమీర్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, షేక్ వాలి, సునీల్, యాదగిరి, ముంతాజ్ భాయ్, మహిళా నాయకురాలు సరిత యాదవ్, అంజాద్ ఖాన్, షఫీ , అసిఫ్ ఖాన్, ఉదయ్ యాదవ్ డబల్ బెడ్ రూమ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకి ఆర్థికసాయం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,నియోజకవర్గంవడ్డేపల్లిమున్సిపాలిటీ



కేంద్రంలోనిపైపాడుగ్రామం3వవార్డునందునివాసముంటున్నఎరుకలినర్సింహులు (58) కొంతకాలంగాతీవ్రఅనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఆకస్మికంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఆర్.ఎస్ కరుణ భర్త సూరి బాబు వారి ఇంటికి వెళ్ళివారిభౌతిక కాయాన్ని సందర్శించి పులామాలవేసినివాళులుఅర్పించిఅలాగేవడ్డెపల్లి లోని ఐదవ వార్డు నందునివాసముంటున్న కటికేమల్లఅబ్దుల్,వృద్ధుడు(70)మరణించడంతో పూలమాలవేసి,వారికుటుంబసభ్యులకుపరామర్శించిప్రగాఢసానుభూతి తెలియజేశారు. దహన ఖర్చుల నిమిత్తం మృతులకుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ5000 రూపాయలు ఆర్థికసాయంఅందించారు.ఈ కార్యక్రమంలోవడ్డేపల్లి సూరిబాబువెంటమున్సిపల్,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.

బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంచ శ్రీనివాస్ ఆధ్వర్యంలో,

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 29: మెదక్ జిల్లా.మనోహరాబాద్ మండలం,పర్కిబండ మరియు తుపాకులపల్లి గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గారి సాకారంతో లబ్ధిదారులకు మంజూరైనా సీఎంఆర్ఎఫ్ రెండు చెక్కులను పరికిబండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్లంకి వసంత భర్త సత్యనారాయణ 60,000 వేల రూపాయల,బొల్లాబోయిన సత్తయ్య గార్లకు 45,500, వేల రూపాయల , కుటుంబాలకు మంచ శ్రీరామ్ మంజూరైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో నాయకులు బొల్లాబోయిన నర్సింలు, గాంతి ఆంజనేయులు, మంచి కుమార్, బాబూరి ముత్తాగౌడ్, గంతి మల్లేష్, జి.కొమురయ్య, గండి శ్రీశైలం, గంతి బాలరాజు, నిమ్మల శ్రీశైలం,బౌరంపేట్ రమేష్ ,బి.మహేష్, తుంకుంట శ్రీశైలం, బి.శ్రీరాములు,గోసు రవి, చెంది అర్జున్, జి.ఎల్లం, బి.క్రిష్ణ , యెర్కాలి.ఎల్లయ్య, బి.బుచ్చయ్య కె.సత్తయ్య బి.రమేష్, బి.నాగరాజు, సత్యనారాయణ, యేషాం.యాదగిరి, బి.శ్రీశైలం, జి.మహేష్, ఏ.రమేష్, బి.వెంకటేష్,టి. నరేష్, జి.శ్రీకాంత్ పి.నవీన్, బి.రమేష్, ఎస్.వినోద్ జి.సిద్దిరాములు, ఎన్.స్వామి, జి.చింటూ, టీ.నాగరాజు, కాష.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మోదుగు ఆకులతో గణపతి తయారు చేసిన దయాకర్ ను సన్మానించిన రామరాజు

గజ్వేల్ ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షనే లక్ష్యంగా గత 21 సంవత్సరాల నుండి మట్టి గణపతులను పంపిణి చేసిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ మరో అడుగు ముందుకేసి కళత్మాకతో తీర్చి దిద్దిన వారిని కూడా సన్మానించి ప్రోత్సాహిస్తుంది. అందులో భాగంగా వర్గల్ మండలానికి చెందిన దయాకర్ అనే కాలేజీ యువకుడు మోదుగు ఆకులను ఉపయోగించి 7 అడుగుల భారీ గణపతిని అద్భుతంగా తయారుచేసిన సందర్భంగా శుక్రవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సందర్శించి దయాకర్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రకృతిలో ఉన్న ప్రతి దాన్ని ఉపయోగించి వినాయకుణ్ణి తయారు చేసుకొని పూజించుకోవచ్చని వర్గల్ కు చెందిన అయ్యగల్ల వెంకటేష్,రాములమ్మ దంపతుల కుమారుడు దయాకర్ నిరూపించారు. మోదుగు ఆకులను ఉపయోగించి 3రోజులు శ్రమించి 7అడుగుల భారీ గణపతిని అద్భుతంగా రూపొందించి నేటి యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రతి సంవత్సరం విభిన్నంగా తయారు చేయడం దయాకర్ కళ ఓ ప్రత్యేకత అన్నారు.పీఓపీ గణపతుల వల్ల చాలా ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి కళాత్మక గణపతి గాని,మట్టి గణపతినిగాని ప్రతిష్టించినట్టయితే ఏ జీవరాసికి నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ పాండు, బుడిగే నాగరాజు, వెంకటేష్, స్వామి, కనకయ్య, బద్రి, సామాజిక కార్యకర్త సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష - సాంస్కృతుల శ్వాస

పల్లవి:
తెలుగు భాషయన్న తేటతెల్లమే
తెలుగు పదములన్న చెరుకు రసమే
తెలుగు భాష మిన్న తేజమేమున్నది
తెలుగు పరవళ్ళకు అడ్డు ఏమున్నది

చరణం:
యాసలెన్ని ఉన్న కమ్మదనమే
ఇరుపు లెన్ని ఉన్న సొగసు దనమే
పలుకు బళ్ళ తోడ పరవశించెను
సామెతల కూడి సోద్యమే ఇచ్చేను

హృదయాల కలిపేటి హృద్యభాష
దూరాల చెరిపేటి రమ్య ఘోష
కృష్ణ, గోదారుల మేళమే తెలుగు
దాశరథి, సినారె రవళులే ఆంధ్రము

కనుసన్నలు తాను కాటుకల రాసేను
హావభావాలను కుసుమంగ విరిసేను
కన్నీటి ఆర్థతను తూకమేయు వెలుగు

పౌరుషాల పొంగు రౌద్రమే తెలుగు

సాహిత్య శోధనకు అందినది తెలుగు
విజ్ఞాన ఘంటికలు పారునది అలుగు
పాట పరవశాన అందియలు మ్రోగింది
పద్య సేద్యములో తేనియలు పారింది

(తేది: 29-08-2025 తెలుగు భాష దినము)

**రచన, ఆర్థకవి, వాగ్గేయకారుడు: శ్రీ తాటి కిషన్సెల్: 9052454349**



## వానరానికి అంతక్రియలు



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో ప్రమాదవశాత్తు ఒక వానరం మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక శ్రీధర్మశాస్త్ర గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ కు విషయం తెలుపగా తక్షణమే స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపగా వారితో కలిసి హిందూ సాంప్రదాయ ప్రకారం అంతక్రియ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నం మధు, చిట్టవేణి సదయ్య పాల్గొన్నారు.సూర్యను పలువురు స్థానికులు అభినందించారు

## పాంబండ దేవాలయ హుండీ లెక్కింపు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికిచర్ల పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చిన్నజాతరను పురస్కరించుకొని జరిగిన జాతరలో హుండీ లెక్కింపగా రూపాయలు 2,67,710/- అక్షరాల రెండు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల పది రూపాయలు వెలుబడినవని దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మరియు దేవాలయం కార్యనిర్వాహ్నధికారి బాల నర్సయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఇఒ. శాంత్ కుమార్,మరియు దేవాలయ కమిటీ సభ్యులు,దేవాలయం అర్చకులుపాండు శర్మ, దశరథం,రామలింగేశ్వరా పాండురంగా భజనమండలి బండవెల్కిచర్ల,భక్తులు తదుతరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం30
ఆగస్టు 2025



## అంగవైకల్యయుడు నడుపుకుంటున్న వాటర్ ప్లాంట్

# సీజ్ చేయడం అన్యాయం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో బీజేపీ సీనియర్ నాయకులు పున్నారెడ్డి కుమారుడు ఉదయ్ రెడ్డి అంగవైకల్యంతో మూగ , చెవిటి యువకుడు నడుపుతున్న వాటర్ ప్లాంట్‌ను ఎమ్.ఆర్.ఓ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రాజకీయ కక్షసాధింపుగా సీజ్ చేశారని, ఒక అంగవైకల్యం ఉన్న వ్యక్తిని ఇలా లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని,ప్రస్తుతం అదే ప్రాంతంలో నడుస్తున్న 40 వాటర్ ప్లాంట్లు యథావిధిగా పనిచేస్తుండగా, కేవలం ఉదయ్ ప్లాంట్‌ను మాత్రమే సీజ్ చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని,ప్రత్యేకంగా ఇప్పుడు వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాలకు ఉచితంగా నీటి సరఫరా అందిస్తున్న సమయంలో రాజకీయ కారణాలతో ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంతవరకు సబబని,ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యేనని శుక్రవారం అధికారులకు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎమ్మెల్యే డౌన్ డౌన్” అంటూ నినాదాలు చేశారు. అలాగే, స్థానిక బీజేపీ నాయకుడు కూడా బీ ఆర్ ఎస్ నాయకులకు సహకరించడం బాధాకరమని అన్నారు.వెంటనే ఉదయ్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించి, ఆయనకు న్యాయం చేయాలి డిమాండ్ చేశారు.లేదంటే మిగిలిన 40 ప్లాంట్లను కూడా సీజ్ చేయాలనిఅలాగే, మా డిమాండ్ నెరవేర్చని పక్షంలో రాబోయే మంగళవారం ఉదయం ఎమ్ ఆర్ ఓ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, పులి బలరాం, భీమ్ రాజ్, పున్నా రెడ్డి, శ్రీరాములు, మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రేక్, కార్యదర్శుల అవస్థలు

## తెలంగాణ గ్రామ పంచాయతీలకు నిధుల కష్టాలు



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 29/ భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం, స్థానిక పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీలు తీవ్రమైన నిధుల సమస్యతో సతమతమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులు, నిధులు లేక ప్రజలకు కనీస సేవలు అందించలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని మొత్తం 1,068 గ్రామ పంచాయతీలలోని పరిస్థితి మరింత దయనీయంగా ఉంది.గ్రామ పంచాయతీల వార్షిక ఆదాయం ఆధారంగా వాటిని మైనర్ (రూ.10 లక్షల కంటే తక్కువ) మరియు మేజర్ (రూ.10 లక్షల కంటే ఎక్కువ) పంచాయతీలుగా వర్గీకరిస్తారు. అయితే, ఈ వర్గీకరణ ఉన్నప్పటికీ, అన్ని పంచాయతీలకు నిధులు సకాలంలో అందడం లేదు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలకు కూడా డబ్బులు లేకపోవడంతో పంచాయతీల కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి.కార్యదర్శుల ఆవేదనప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఉన్నారు. వీరు గ్రామ అభివృద్ధికి కీలకమైనవారు. కానీ ప్రస్తుతం, నిధుల లేమితో వీరు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. రోజువారీ ఖర్చులకు కూడా తమ జేబులోంచి డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తమ నెల జీతం నుంచే అప్పులు చేసి, పంచాయతీ పనులను నడిపించడం, సిబ్బందికి జీతాలు చెల్లించడం వంటి వాటితో వారు నరకయాతన అనుభవిస్తున్నారు.“పంచాయతీ పనుల కోసం అప్పులు చేశాం. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాం,” అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఒక పంచాయతీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజలకు ఏం చెప్పాలో, ఎలా సేవ చేయాలో అర్థం కావడం లేదు. ఇది మాకు అయోమయ పరిస్థితి,” అని ఆయన అన్నారు.నిధుల సమస్య కారణంగా పంచాయతీల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. దీంతో ప్రజలు కూడా అసంతృప్తిగా ఉన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల మరమ్మత్తులు వంటి పనులు ఎప్పుడు జరుగుతాయో తెలియక నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి, గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని వారు కోరుతున్నారు.గ్రామీణ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేసే గ్రామ పంచాయతీలకు నిధులు సకాలంలో అందకపోతే, ఆ ప్రభావం నేరుగా ప్రజల పైనే ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, పంచాయతీలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించాలని, తద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు తిరిగి పుంజుకోవాలని అందరూ ఆశిస్తున్నారు.



# అంబేద్కర్ నగర్ గణనాథునికి పూజలో కర్క నాగరాజు

కూకట్ పల్లి ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )మూసాపేట్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షులు కర్క నిఖిల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి. యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల టింకు, జెల్ల సాయి,కర్క మహేష్, రమేష్ పాటిల్,భరత్, కర్క లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



# మాతృభాష మాధుర్యం తెలుగు జ్యోతి ఎప్పటికీ మసకరాదు

కాకతీయ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఉత్సాహంగాపద్యాల కంఠస్థ పోటీలతో కళకళలాడిన విద్యార్థులుషాద్ నగర్, ఆగస్టు 29(ప్రజా గొంతుక)“తెలుగు అంటే జీవన శ్వాస.. తెలుగు అంటే సాంప్రదాయాల సౌరభం.. మాతృభాష అనేది మన సంస్కృతి మూలస్వరూపం” అని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పద్యాల కంఠస్థ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. సభలో తెలుగు మాధుర్యం ప్రతిధ్వనిస్తూ వాతావరణం ఆనందభరితంగా మారింది.తెలుగు భాషకు ప్రాణం పోయాలి %–% వంశీకృష్ణకార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ “తెలుగు భాష తియ్యదనం అనంతం. మన తరం విద్యార్థులు తేటతెలుగును పరిరక్షించే బాధ్యత తీసుకోవాలి. మాతృభాషను కాపాడితేనే సమాజం సజీవంగా నిలుస్తుంది” అన్నారు.భాషలోనే మన భవిష్యత్తు %–% ప్రధానోపాధ్యాయురాలుప్రధానోపాధ్యాయురాలు సంయుక్త మాట్లాడుతూ %–% “భాష లేకుండా మనిషి నిలవడు. తెలుగు భాషలోని పద్యాలు, కవితలు మన జీవన విలువలను ప్రతిబింబిస్తాయి. ప్రతి విద్యార్థి తెలుగు సాహిత్యాన్ని చదివి తెలుసుకోవాలి” అని పిలుపునిచ్చారు.పద్యాలతో మోగిన మాధుర్యంతెలుగు పండితులు మందుముల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు పద్యాలను కంఠస్థం చేసి వినిపించగా సభలో చప్పట్ల వర్షం కురిసింది. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రవీందర్, మమత, నరేందర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

# అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మడి మధుసూధన్ రాజు





కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132-డివిజన్ ఎమ్.ఎన్.రెడ్డి నగర్ లో అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవర్ధన్ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 132 డివిజన్, ఎం.ఎన్.రెడ్డి నగర్ లో వరసిద్ధి వినాయక యూత్, సంఘం కాలనీవాసులు వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపారు అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై వినాయక నవరాత్రి వేడుకలు సాంస్కృతిలో కార్యక్రమం భజన హరికథ ఆటపాటలతో రంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, గోదావరి హెూమ్స్ ఎల్లాగౌడ్, సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్ ఆగస్టు 29 శుక్రవారం ఉదయం 10:00 ప్రాంతంలో



మక్తల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ కార్యాలయం నుండి చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ నూతన అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ కు ఘన స్వాగతం పలకడానికి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు బయలుదేరిన మక్తల్ బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు ఇబ్రహీం శేఖర్ గారికి స్వాగతం పలుకుతూ శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి రాష్ట్ర కార్యాలయం లకడికపుల్ ఏరియా వరకు ర్యాలీలో పాల్గొంటామని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలోబహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ బహుజన సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా కార్యదర్శి బందారి చంద్రశేఖర్ బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి పాలెం వెంకటయ్య బహుజన సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా ఇంచార్జి తిరుపతి బహుజన సమాజ్ పార్ట్ మక్తల్ అసెంబ్లీ కోశాధికారి నేరటి మల్లికార్జున్ బహుజన సమాజ్ పార్ట్ మక్తల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షులు జి లక్ష్మణ్ అసెంబ్లీ కమిటీ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొని చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లడం జరిగింది

# గోల్కొండ సింహం పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

బహుజనుల గర్వకారణం వీరత్వం తరతరాలకు స్ఫూర్తి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ప్రజా గొంతుక/శంషాబాద్శంషాబాద్ మండలం ననాజ్‌పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో



బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల గౌడ సంఘం, ననాజ్‌పూర్ గ్రామ గౌడ సంఘం ప్రతినిధులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.తరువాత సభలో మాట్లాడుతూ ప్రకాష్ గౌడ్“పాపన్న గౌడ్ నిరుపేద కుటుంబంలో పుట్టి బహుజనుల ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గోల్కొండ కోటను ఏలిన మహా వీరుడు, సామాజిక సమానత్వానికి ప్రతీక. పాపన్న గౌడ్ వీరత్వం నేటి తరానికి స్ఫూర్తి” అని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకుడు కే. చంద్రరెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ఇస్తారీ, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, రామ్ గోపాల్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ననాజ్‌పూర్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# షైన్ హైస్కూల్లో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే మరియు తెలుగు బాషా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ ఫలితాలు ప్రకటించారు. అలాగే నేషనల్ స్పోర్ట్స్ డే మరియు తెలుగు బాషా దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.షైన్ హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ చాలా ఘనంగా నిర్వహించారు.ఆ ఫలితాలను పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా విడుదల చేసారు.ఎలక్షన్స్ లో గెలిచిన పిల్లలకి బ్యాడ్జెస్ మరియు బహుమతుల్ని అందించారు.తెలుగు బాషాదినోత్సవం సందర్భంగా తెలుగు బాషా యొక్క గొప్పతనం మరియు విశిష్టత గురించి మాట్లాడారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా మధ్యాహ్నం నుంచి పిల్లలకు ఆటలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శనివారం30 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దేవాపూర్ అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో కొక్కిరాల సత్యపాల్ రావు ఘన విజయం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం శుక్రవారం ఎంతో ఉత్కంఠంగా జరిగిన దేవాపూర్ అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఆర్గనైజేషన్ (ఐ ఎన్ టి యు సి ) బలపర్చిన అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు తన సమీప అభ్యర్థి పుస్కూరి విక్రమ్ రావు పై 33 ఓట్లతో ఘన విజయం సాధించారు. పోలైన ఓట్లలో సత్యపాల్ రావు కి 140 ఓట్లు రాగా, విక్రమ్ రావుకు కేవలం 108 ఓట్లు మాత్రమే వచ్చాయి

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సాయంతో నిడదవెల్లి పాఠశాలలో కొత్త టాయిలెట్లు



విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ముందడుగు %-% శంకుస్థాపన చేసిన మండల నాయకులు ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు షాద్‌నగర్, ఆగస్టు 29 (ప్రజా గొంతుక): కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న మరుగుదొడ్ల సమస్యకు పరిష్కారం దొరికింది. విద్యార్థుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో నూతన టాయిలెట్ల నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో భూమిపూజ చేసి పనులు ప్రారంభించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యపై వెంటనే స్పందించి నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టినిడదవెల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా, సరిపడా టాయిలెట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ ముందడుగు వేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలుఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, నిడదవెల్లి మాజీ సర్పంచులు బడుక వెంకటయ్య, జంగయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, నాయకులు నాగిళ్ల వెంకట్, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు నాగరాజు, కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అనిత, నిడదవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి పాల్గొన్నారు. అలాగే మాజీ వార్డ్ సభ్యులు బండ నిరంజన్, ఫైజాన్ ఖాన్, సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మ, విక్య నాయక్, రమేష్ నాయక్, చందు నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, బద్రి నాయక్, ఇతర గ్రామ పెద్దలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రశంసలు అందుకున్న ఎమ్మెల్సీస్థానికులు మాట్లాడుతూ %-%"విద్యార్థుల కోసం సదుపాయాలు కల్పించే పనిలో ఎల్లప్పుడూ ముందుంటున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సేవలు ప్రశంసనీయమైనవి" అని అభిప్రాయపడ్డారు.



# వైద్యరంగంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం మరింత బలపడాలి

వైద్య సేవలు పేదవర్గాల హక్కుగా మారే రోజులు రావాలిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 29/ భద్రాద్రి కొత్తగూడెం : ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణం వైద్యరంగంలో మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన 'శ్రీ ఉషా మల్టీ స్పెసిలిటీ అండ్ డయాలసిస్ ఆస్పత్రిని' శుక్రవారం అయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల ఆధునిక వైద్య సౌకర్యంలో అందుబాటులోకి వస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కేవలం లాభాల కోసం కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో అవసరమైతే ఉచిత సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. వైద్యసేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వము కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి, పేదలకు సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడింది

కప్పాటి పాండురంగా రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో…శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాట్లాడుతూ..కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చేందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఆర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా. రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది.



ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఆర్ఎఫ్ సిఎల్ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండము ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారు పార్లమెంట్ లో కూడా అందులన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని రైతులకు రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపాడుకుందామనే చిల్లర ప్రయత్నాలు మానుకోవాలనిబిఆర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామి ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి మరిచినట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్







# పోత్కపల్లి లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లోజాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులుఉపన్యాసాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ,క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి అన్నారు. విద్యార్థులు ధ్యాన్‌చంద్ జీవిత చరిత్రను వివరించి క్రీడాస్ఫూర్తి ప్రాముఖ్యతను తెలియజేశారు. క్రీడలతో పాటు పాఠశాలలో జాతీయ తెలుగు దినోత్సవం కూడా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ,అన్ని భాషలలో తెలుగు మాధుర్యం ప్రత్యేకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులుఉత్సాహంగా పాల్గొన్నారు.

# అమృత్ స్కీంలో పైప్‌లైన్ పనులకు శ్రీకారం

76 లక్షల రూపాయలతో బాలాజీ టౌన్ షిప్‌లో అభివృద్ధి పనులు విద్యుత్%-%డ్రైనేజ్ సమస్యలకు త్వరలో పరిష్కారం %-% సీసీ రోడ్లకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌షాద్‌నగర్, ఆగస్టు 29 (మన సాక్షి గొంతుక):షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్‌లో అమృత్ స్కీంలో భాగంగా రూ.76 లక్షల వ్యయంతో చేపట్టనున్న వాటర్ పైప్‌లైన్ పనులకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "బాలాజీ టౌన్ షిప్‌లో విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాను. అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు





చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, శివ శంకర్ గౌడ్, కొప్పునూరి ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్ (అప్పి), జే జయప్రకాష్, మాధవులు, కరుణాకర్, రవితేజ, దిలీప్, నల్లమోని శ్రీధర్, శంకర్, రాజిరెడ్డి, మండవ మురళీధర్ రావు, శ్రీనివాస్, బాలు నాయక్, రాజు, శ్రీకాంత్, రవి, కాలనీ వాసులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈలు సాయి కిరణ్, శ్రీకాంత్ తదితరులు కూడా హాజరయ్యారు.



# గ్రీన్ గ్రోవ్ లో తెలుగు భాష దినోత్సవ మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ పరిధిలో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాలల యందు ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహించే తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు,విద్యార్థిని విద్యార్థులు తెలుగు వ్యవహారిక భాషోద్యమ నాయకులుగా, కవులు,రచయితల వేషధారణలో విచ్చేసి తెలుగు భాషా గొప్పతనాన్ని తెలియజేశారు. పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తేనె కన్నా తీయనిది తెలుగు భాషని అతి ప్రాచీనమైనదని, "దేశభాషలందు తెలుగు లెస్స" అని తెలిపారు. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రముఖహాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి. విద్యార్థిని విద్యార్థులకు,ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు ధ్యాన్చంద్ స్ఫూర్తిని పునికి పుచ్చుకోవాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం30 ఆగస్టు 2025

# ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు 30లోపు తెలియజేయాలి

సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల %-% జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 29 (ప్రజా గొంతుక): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయితీల వారీగా సిద్ధం చేసిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.జిల్లా స్థాయిలో శుక్రవారం జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ 2025 జూలై 1 నాటికి అందుబాటులో ఉన్న అసెంబ్లీ ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకొని గ్రామ పంచాయితీ, వార్డు వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేశామని తెలిపారు.తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు.పోలింగ్ బూత్‌ల జాబితాలోనూ అభ్యంతరాలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు.ఈ నెల 31న జిల్లా పంచాయితీ అధికారులు అన్ని అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు.సెప్టెంబర్ 2న తుది ఫోటో ఓటర్ల జాబితాను గ్రామ పంచాయితీలలో విడుదల చేస్తామని చెప్పారు.పార్టీల సూచనలుసమావేశంలో పార్టీల ప్రతినిధులుకొన్ని తాండాల్లో పోలింగ్ బూత్‌లు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని,కొత్తూరు పరిశ్రమల్లో పనిచేసే వారికి దగ్గరలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న వారు,డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, టిడిపి నాయకులు రామేశ్వరరావు, ఎంఐఎం నాయకులు తౌసిఫ్ మొహమ్మద్, ఇతర నాయకులు బి. సుధాకర్రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, నిట్టు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.





# 46వ వార్డు లో ఘనంగా కుంకుమ పూజ

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు29) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 46వ వార్డు విద్యానగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ వార్డు ఇంఛార్జీ, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆంగోతు సంధ్య భావ్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన పూజలు సామూహికంగా మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడి ఆశీర్వాదాలు పొందాలన్నారు. కుంకుమ పూజతో గణేషుడి అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, పబ్బ ప్రకాష్, శ్రీరంగం కళ్యాణ్, మదూరి ఉపేందర్, సిహెచ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ల తో మాట్లాడిన మంత్రి తుమ్మల



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ పాటిల్ కి ఆదేశం మున్నేరు వరద ఉధృతి పై అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీఫ్ కి ఆదేశం.భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని, రైతులు పశువులు కాపరులు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని అందుకోసం పోలీస్ సిబ్బంది సేవలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు.తాలిపేరు కిన్నెరసాని ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల్లో వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వరదలతో పూర్తిగా నిండిన చెరువుల కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.ఎగువ నుంచి భారీగా గోదావరి వరద ఉధృతి ఉన్నందున భద్రాచలం వద్ద గల కరకట్ట స్లూయిస్ లీకేజ్ కాకుండా, పట్టణంలో వర్షపు నీరు కరకట్ట వద్ద నిలవకుండా ఎత్తి పోసే మోటార్లను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య సేవలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.ఖమ్మం వద్ద మున్నేరు కు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,జిల్లా వ్యాప్తంగా వరదల పట్ల జిల్లా యంత్రాంగం సహాయ చర్యలకు సన్నదంగా ఉండాలని కలెక్టర్ అనుదీఫ్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు.కొణిజర్ల మండలంలో వాగులు ఉధృతంగా ప్రవహించే మార్గాల్లో వాహనాలను నిలిపివేయాలని కట్టలేరు ఉప్పొంగి పలు చోట్ల రహదారులు పై వరద నీరు పోటెత్తడంతో ఆ రహదారుల్లో ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు.జిల్లాలో పాలేరు మున్నేరు వైరా కట్టలేరు ఉప నదులు తో పాటు వాగులు పొంగి ప్రవహిస్తున్న%శీ%దున ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా అప్రమత్తంగా ఉండాలని, అందుకోసం జిల్లా యంత్రాంగం సన్నదంగా ఉండాలని కలెక్టర్ అనుదీఫ్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు.వాగులు చెరువుల్లో ఉప నదుల్లో చేపలు వేటకు వెళ్లే వారిని కట్టడి చేయాలని, రైతులు పశువులు కాపరులు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని,వరదలతో పూర్తిగా నిండిన చెరువులు వద్ద కట్టలు తెగకుండా నీటి పారుదల శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీఫ్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

# షాద్‌నగర్‌లో రిషిత డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీజేపీ నేత అందే బాబయ్య షాద్‌నగర్, ఆగస్టు 29 (ప్రజా గొంతుక):షాద్‌నగర్ పట్టణంలోని అందే బాబయ్య కాంప్లెక్స్‌లో రిషిత డెంటల్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకుడు అందే బాబయ్య, బీజేపీ కొందుర్గ్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, విద్యార్థి సేన మండల అధ్యక్షుడు పరమేష్, సీనియర్ జర్నలిస్ట్ చెక్కల శ్రీశైలం పాల్గొన్నారు.డాక్టర్ సద్గుణ మాట్లాడుతూ "షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కొన్నేళ్లుగా కొత్తూరులో రిషిత డెంటల్ హాస్పిటల్ నిర్వహిస్తున్నాను. ఇప్పుడు మా కుటుంబ స్వంత భవనమైన అందే బాబయ్య కాంప్లెక్స్‌లో ఈ కొత్త ఆస్పత్రిని ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు."యువత పట్టుదలతో స్ఫూర్తిదాయక విజయాలు సాధించాలి" %-% ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ "పల్లెటూరి యువతి ఒకరు పట్టుదలతో డెంటల్ డాక్టర్‌గా ఎదిగి, తన గ్రామం, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం" అని పేర్కొన్నారు."గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి" %-% అందే బాబయ్య బీజేపీ సీనియర్ నేత అందే బాబయ్య మాట్లాడుతూలి"డాక్టర్ సద్గుణ కృషి, పట్టుదలతో ఈ స్థాయికి రావడం స్ఫూర్తిదాయకం. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు ఈ హాస్పిటల్ ఉపయోగపడుతుంది'' అని అభిప్రాయపడ్డారు.పాల్గొన్నవారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చింతగూడ మాజీ సర్పంచ్ ఆగమయ్య, వాహబ్ ఖాన్, ముబారక్ అలీ, ఎల్లయ్య, సురేందర్ మోహన్ నాయక్, వెంకటరమణ, మంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు,డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ సద్గుణ, శివకృష్ణ దంపతులను అభినందించి, షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరమేష్, రాజు నాయక్, గణేష్ నాయక్ తదితరులు హాజరయ్యారు.




# చిన్నపిల్లలను "టి బి" వ్యాది నుండి కాపాడుకుందాం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ టీబి నివారణ సంస్థ సూచనల మేరకు నేషనల్ టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం ద్వారా టీబీ అలెర్ట్ ఇండియా సంస్థ మధిర మండలం పరిధిలోని పీ హెచ్ సీ దెందుకూరు పీ హెచ్ సీ మాటూరు పేట ఆరోగ్య ఐ సీ డి యస్ సిబ్బందికి వైద్య అధికారులు డా. పృథ్వీరాజ్ నాయక్ డా. రంజిత్ లు ఏర్పాటు చేసిన చిన్నపిల్లలో టీబీవ్యాదిని గుర్తించి చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం టీబీ అలర్ట్ ఇండియా డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ బి వెంకటేష్ డిస్టిక్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గంటయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సందీప్ లు సంపూర్ణముగా టీబీ వ్యాదిని సమాజ బాగస్వామ్య%శీ%తో అంతం చేయాలని అదే విధంగా గ్రామీణ పట్టణ ప్రాంతంలో ఫీల్డ్ లెవల్ పారా మెడికల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక చొరవతో చిన్న పిల్లల్లో క్షయవ్యాదిని గుర్తింపు కార్యక్రమంనకు అన్ని విధాలుగా సహకరించాలి అని ప్రత్యేక యాప్ క్యూ ఆర్ కోడ్ తో టీబీ మందులు వాడే పేషెంట్ ఇంట్లో 14 సంవత్సరాల పిల్లలలో వ్యాది నిరోధకశక్తి లోపించి బలహీనముగా ఉండి టీబీ లక్షణాలు వుంటే వారి వివరా లు ఆన్ లైన్ చేసి టీబీ అలెర్ట్ ఇండియా సంస్థ కు వివరాలు పంపాలి అని వివరించారు. దానికి సంబందించి బ్రోచర్స్ ఫ్లిప్ ఛార్ట్స్ కర పత్రాలు సిబ్బంది కీ పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో సీ డీ పీ ఓ బాల త్రిపుర సుందరిదేవి. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఇఓ గోవింద్ రెండు పీ హెచ్ సీ లు యెక్క ఆరోగ్య సిబ్బంది ఐసీడీయస్ సిబ్బంది మధిర టీబీ యూనిట్ సిబ్బంది ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.







# తప్పు ఎవరిది ?బిశిక్ష ఎవరికి ?

మందా సైదులు సిపిఎం మధిర మండల కార్యదర్శి..... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కొరకు కొనుగోలు చేసిన ట్రాక్టర్ 9 కిస్తీలు బకాయి ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ కొనుగోలుకు ఆనాటి గ్రామ ఉపసర్పంచ్ చేబ్రోలు రాజేశ్వరి సన్న కారు కౌలురైతు తాను ఆనాడు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు గ్యారెంటీసైన్ చేశారు.గ్రామపంచాయతీ పాలకమండలి లో ఉన్నంతకాలం కిస్తీలు పెండింగ్లో లేకుండా సకాలంలో చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకమండలి పరిపాలన రద్దుచేసి ప్రత్యేక అధికారులను నియమించి నేటికీ 19 నెలలుగా పరిపాలన సాగిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల గత తొమ్మిది నెలలుగా కిస్తీలు చెల్లించడం లేదు. మండలంలో ఒక్క తొండల గోపారం మాత్రమే కాదు అనేక గ్రామాల పంచాయతీలలో ఇదే పరిస్థితి నెలకొంది. తొండల గోపారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ (మాజీ) చేబ్రోలు రాజేశ్వరి వ్యక్తిగత ఎకౌంటును మధిర ఎస్బిఐ బ్రాంచ్ నందు హోల్డ్ లో పెట్టడం జరిగింది. ఇట్టి విషయమై విచారించగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తాలూకా కిస్తీలు చెల్లించనందువలన మీ అకౌంట్ హోల్డ్ లో పెట్టడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రామపంచాయతీ నిధుల నుండి కిస్తీలు చెల్లించే బాధ్యత గ్రామ పరిపాలన అధికారి మరియు ఇన్చార్జ్ అధికారుల బాధ్యత అవుతుంది. తమ పదవీకాలం ముగిసిందని తమ ఎకౌంట్లో ఉన్న డబ్బులు పిల్లలు చదువు కోసం అత్యవసర అవసరాల కోసం నిర్దేశించుకున్న డబ్బులను హోల్డ్ నుండి తొలగించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అయినా సదరు మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ మీ ఆధార్ కార్డు పై ఎన్ని ఎకౌంట్ ఉంటే అన్ని అకౌంట్లను హోల్డ్ లో పెడతాము అని బెదిరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో మాకు సంబంధం లేదు. నిధులు వస్తాయో రావో మాకు తెలియదు మీరు కనీసం రెండు కిస్తీలు చెల్లించండి అప్పుడు మీ ఎకౌంటును ఓల్డ్ నుండి తొలగిస్తాము అని బదులు చెప్పారు. ఇట్టి విషయమై చేబ్రోలు రాజ్యలక్ష్మి గ్రామపంచాయతీ అధికారులను మండల పరిషత్ అధికారులను సంప్రదించగా కిస్తీలు చెల్లించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ దేనని రాజ్యలక్ష్మి ఎకౌంటును హోల్డ్ నుండి తొలగించాలని అధికారులు విజ్ఞప్తి చేసిన సదరు బ్యాంకు ఉద్యోగులు కనికరించలేదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడంలో విఫలం కావడం గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంమండలంలో జిల్లాలో ఏ బ్యాంకు లోను ఇలా ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెట్టిన దాకలాలు లేకపోయినప్పటికీ ప్రత్యేకించి వీరిని ఎందుకు ఇలా వేధిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు గ్రామ అభివృద్ధి కోసం సహకరించే వారికి శాపంగా మారింది. మానవియ దృక్పథం లేకుండా వాస్తవాలను గ్రహించకుండా తమ అధికారాలు అడ్డం పెట్టుకొని సాధారణ ప్రజలను వేధించే అధికారులకు మంచి అవకాశం గా పరిస్థితులు మారాయని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మండల సైదులు మాట్లాడుతూ వెంటనే రాజ్యలక్ష్మి ఎకౌంటును హోల్డ్ నుండి తొలగించాలని గ్రామపంచాయతీ నుండి చెల్లించాల్సిన కిస్తీలను పంచాయతీ అధికారులు చెల్లించాలని గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే చేబ్రోలు రాజ్యలక్ష్మి కుటుంబానికి అండగా సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పార్టీ నాయకులు ఎలిజాల గోపి మరియు ఇతరులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## రైల్వే స్టేషన్ సమస్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని కలిసిన బీజేపీ మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసులో కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లో ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు మంచినీటి సదుపాయాలు విద్యుత్తు లైట్లు ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమస్యలపై వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. వారు కూడా వెంటనే సానుకూలంగా స్పందించి రైల్వే వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సోమగాని ఎల్లారావు గౌడ్ అమరనేని విజయ్ సి ఎహె నాగులు వెంకటనారాయణ మరీదు పరుశురాము తదితరులు పాల్గొన్నారు.



## 33 వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో

గణేష్ మండపాల వద్ద బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు29) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 33వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో వార్డులో ఏర్పాటుచేసిన తొమ్మిది గణపతి విగ్రహాల వద్ద దోమల వలన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, డ్రైనేజీ కాలువల వద్ద వార్డులోని భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డులో బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ ను సొంత ఖర్చులతో నిర్వహించినట్లు వార్డు ఇంచార్జీ మీలా వంశీ స్వాతి శుక్రవారం తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గత ఏడాది కూడా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల వద్ద పరిశుభ్రతను పాటించినట్లయితే దోమల వ్యాప్తిని అరకట్టవచ్చని పేర్కొన్నారు. వార్డులోని ప్రజలు పరిశుభ్రతను పాటించినట్లయితే సీజనల్ వ్యాధుల్ని అరికట్టవచ్చని సూచించారు.



## నూతన బస్సు సర్వీసుని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి మండల అధ్యక్షుడు సిద్దన రమేష్

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీను సహకారం తో ఈ రోజు లింగగిరి సూరిపల్లి ఎక్స్ రోడ్ వద్ద నూతన బస్సు సర్వీసును నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి చేన్నరావుపేట మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ లు ప్రారంభించారు....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభి వృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని ఆడ బిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని ఆడ బిడ్డలు ఆత్మ గౌరవంతో ఉండాలని వారికి సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వం కృషి చేస్తోందని వారు అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బక్కి అశోక్ చెన్నరావుపేట మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి తప్పేట రమేష్ నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాందటి శ్రీను, తిరుమల్ లాల్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షులు ఈర్య, చెన్నారావుపేట మండల ప్రచార కార్యదర్శి మాదరపు చరణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బద్రు, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, లింగగిరి గ్రామ అధ్యక్షుడు అధ్యక్షుడు చిందం కుమార్,నాయకులు బొంత శ్రీను మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్,గణేష్ నాయకులు చీకటి రాజు, మంద సోమయ్య, ఓరుగంటి ప్రభాకర్ రావు మాజీ ఎంపీటీసీ వెంకన్న, అబూరు సుధాకర్, కూరపాటి సదయ్య,పసునూరి ప్రణయ్, మల్లం రమేష్,అంబాల కుమార్ బాలరాజు నాయకులు పాల్గొన్నారు...

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన తహసీల్దార్ రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం



నిదానపురం గ్రామానికి చెందిన షేక్ జాన్ బి %ణ/శీ% రహీంబాబు కు 1”00116 / రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కు మండల తహసిల్దార్ రాంబాబు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిధానపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా వీరారెడ్డి, మాజీ సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి మండల మాజీ కో-అప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.



## శ్రీ వినాయక స్వామి పూజల్లో బీసీ కార్యదర్శి జి. విజయ్‌కుమార్

ప్రజా గొంతుక/షాద్ నగర్ కొందుర్గు మండలం, రంగారెడ్డి జిల్లా:కొందుర్గు మండలంలోని చెక్కలోని కూడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలి. పంటలు బాగా పండాలి. ప్రతి ఇంటా ఆనందం నిండాలి” అని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. పూజ అనంతరం గ్రామస్తులతో కలిసి భజన, ఆటపాటలు, కోలాటాల్లో విజయ్‌కుమార్ పాల్గొనడం విశేషం. పూజా కార్యక్రమంలో జి. జంగయ్య, జి. అర్జునయ్య, శీలం బాలరాజ్, జి. ఆంజనేయులు, జి. రాధాకృష్ణ, జి. శ్రీనివాస్, జి. రాజశేఖర్, శ్రీరామాంజనేయ భజన భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ వినాయక స్వామి పూజల్లో బీసీ కార్యదర్శి జి. విజయ్‌కుమార్

ప్రజా గొంతుక/షాద్ నగర్ కొందుర్గు మండలం, రంగారెడ్డి జిల్లా:కొందుర్గు



మండలంలోని చెక్కలోని కూడ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలి. పంటలు బాగా పండాలి. ప్రతి ఇంటా ఆనందం నిండాలి” అని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. పూజ అనంతరం గ్రామస్తులతో కలిసి భజన, ఆటపాటలు, కోలాటాల్లో విజయ్‌కుమార్ పాల్గొనడం విశేషం. పూజా కార్యక్రమంలో జి. జంగయ్య, జి. అర్జునయ్య, శీలం బాలరాజ్, జి. ఆంజనేయులు, జి. రాధాకృష్ణ, జి. శ్రీనివాస్, జి. రాజశేఖర్, శ్రీరామాంజనేయ భజన భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గాయత్రీ విద్యానికేతన్ లో క్రీడా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మనం జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 29 నిర్వహించుకుంటాము ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ లో పిల్లలకు వాళ్ళ యొక్క జీవితంలో ఆటలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆటలలో పాటించవలసిన నియమ నిబంధనలను దాని వలన కలిగే ప్రయోజనాలను తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులైన ఆకుల అజయ్, బట్టల మంజుల లను సన్మానించారు .ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్ ,వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక పాల్గొన్నారు.



## రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపిన బీఎస్పీ,బిజెపి,డిఎస్పి పార్టీల నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి :నడి కూడ ఆగస్ట్ 29

హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామంలో వర్షానికి బురదగా మారిన రోడ్డు పై వరి నాటు వేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై నిరసన తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ,నాయకులు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు ఇనగాల దిలీప్, బీఎస్పీ నాయకులు మేకల విష్ణు, గోల్కొండ చంటి మాట్లాడుతూ వెల్లంపల్లి క్రాస్ నుండి గ్రామానికి వచ్చేమూడు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు అవుతున్న దానిని అర్ధాంతరంగా ఆపివేశారు. దీనిపై నెల క్రితం గ్రామ ప్రజలు పోరాటం చేయడం జరిగింది. దానిపై ఎమ్మెల్యే స్పందిస్తూ రెండు రోజుల్లో పని ప్రారంభిస్తామని మాట ఇచ్చి మర్చిపోయారు. ఈ వారం రోజుల నుండి కురుస్తున్న వర్షానికి రోడ్డు కంకర తేలి, గుంతలుగా మారి, నీరు నిలువ అయి బురద గా మారిపోయింది. ఎన్నిసార్లు ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లిన దున్నపోతు మీద వర్షం పడ్డట్టే వ్యవహరిస్తున్నాడు. ఇకపై ఈ నక్కజిత్తుల మాటలు మరచి మా గ్రామానికి అతి తొందరలో రోడ్డును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు పనిచేయని ఎడల గ్రామంలో రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చుక్క సూర్య, మేకల నరేష్, చుక్క బాలు, అల్లే నాగరాజ్, తేజ, శోభన్ రాజ్, ప్రభాస్, త్రిమూర్తి, ప్రభు కిరణ్, మహేందర్, సురేష్, సైలాని తదితరులు పాల్గొన్నారు.



## “మీకోసమే నేనొచ్చాను.. విభేదాలు పక్కన పెట్టి విజయానికికృషి చేద్దాం”

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేశంపేట, ఆగస్టు 29 (ప్రజా గొంతుక):“నా గెలుపు కోసం మీరు రాత్రింబవళ్లు శ్రమించారు.. నన్ను గెలిపించేందుకు కంకణం కట్టుకొని పోరాడారు.. ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే బాధ్యత నాది. ఏవైనా విభేదాలు పక్కన పెట్టి సమిష్టిగా కృషి చేసి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపిద్దాం” అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించేలా వ్యూహరచన చేసుకోవాలని సూచించారు. కార్యకర్తల శ్రమ వృథా కాదు. రాజకీయాలు శాశ్వతం కావు కానీ మన మధ్య స్నేహభావం, ఐక్యత ఎప్పటికీ నిలిచిపోతాయి. విభేదాలు పక్కన పెట్టి సమిష్టి కృషి చేస్తే గెలుపు మనదే అవుతుంది” అని శంకర్ స్పష్టం చేశారు. అలాగే, పార్టీ సూచించిన అభ్యర్థులను బలపరచి గెలిపించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని గుర్తు చేశారు. తాను ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 29: మెదక్ జిల్లా. నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని శివంపేట మండల అంగన్వాడీ టీచర్లతో శుక్రవారం శివంపేట మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రతి అంగన్వాడి కేంద్ర పరిసర ప్రాంతం కూడా శుభ్రంగా పెట్టుకోవాలని ప్రతిరోజు శుభ్రమైన నీటితో శుభ్రమైన వంటపాత్రలలో వంట చేయాలని



తెలియపరిచారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల సూపర్వైజర్లు వసుమతి, సంతోష పాల్గొన్నారు. మరియు అంగన్వాడిటీచర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం30 ఆగస్టు 2025

# ఇసుక లారీలు ఆపాలి-శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై ఇసుక వాహనాలు భారీ వాహనాల ప్రయాణాన్ని నిలుపుదల చేసి ఇసుక లారీల వల్ల ధ్వంసమైన ప్రధాన రహదారిని శాశ్వత నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.శుక్రవారం నాడు సిపిఎం దుమ్ముగూడెం,చర్ల, భద్రాచలం కమిటీల ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ములకపాడు సెంటర్ లో రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులు భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు రోడ్డు పరిశీలించాలని డిమాండ్ చేశారు, ఇసుక లారీలు ఓవర్ లోడ్ తో రవాణా అవడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందన్నారు, రోడ్డు కు శాశ్వత మరమ్మత్తులు చేయకపోవడం వల్ల వందమంది ప్రజలు రోడ్డు ప్రమాదంలో మరణించారన్నారు, ప్రభుత్వం ఇసుక అమ్మకం ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ రోడ్డు నిర్మాణం మరచిందని విమర్శించారు, గతంలో ఎన్నడూ కూడా నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల సమస్యలతో ప్రజలు భాదపడలేదన్నారు, ఎమ్మెల్యే భాద్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రహదారి నిర్మాణానికి నిధులు సాదించాలని కోరారు, ప్రజల ప్రాణాలు పోతుంటే జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు,అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని నాయకులు తేల్చి చెప్పడంతో ఆందోళన ఉధృత రూపం దాల్చింది, పోలీసులు జోక్యం చేసుకుని అధికారులతో, సిపిఎం నాయకులతో చర్చలు జరిపారు, దుమ్ముగూడెం తహసీల్దార్ ఆందోళన వద్దకు వచ్చి ఇసుక లారీలు భద్రాచలం వైపు రాకుండా చర్యలు తీసుకుంటామని, రోడ్డు నిర్మాణం పూర్తి చేసే ,సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత ఆందోళన తాత్కాలికంగా విరమించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి,కారం పుల్లయ్య,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి,ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సున్నం గంగ,కొర్సా చిలకమ్మ, బండారు శరత్ బాబు, చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు, యలమంచి శ్రీను బాబు, బొల్లి సత్యనారాయణ,సరియం కోటేశ్వరరావు, కొమరం చంటి,బందెల చంటి, నవీన్, సమ్మక్క, తాటి నాగమణి, శ్యామల చంద్రం, ముత్తయ్య,డి.లక్ష్మీ, లీలావతి, నాగరాజు, జ్యోతి,కనకశ్రీ,భూపేందర్, రామకృష్ణ,కుంజ శ్రీనివాస్, వాగే ఖాదర్ బాబు, రవి, గుడ్ల సాయి రెడ్డి,మర్మం సమ్మక్క, రామ్మోహన్ రెడ్డి, అచ్చిరాజు, కాక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను, పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ శుక్రవారం రోజున పరిశీలించి ,జెసిబి ద్వారా ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలగింపు త్వరితగిన పూర్తి చేస్తూ, నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండాతగు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,ఎ ఈ రాజ్ కుమార్ ,సెక్షన్ ఇ%శీ%న్చార్జి రాజు ,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు , సిబ్బంది శ్రావణ్ కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత.

తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 29: మెదక్ జిల్లా.శివంపేట మండలం, బిజిలిపూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును



నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో బాధితుడికి 51,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, ఫాజిల్,దొడ్ల అశోక్,ముయ్యడి సింహం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఎంపీడీవో కు వినతి పత్రం.



అందజేసిన బిజెపి మండల నాయకులు నారాయణ గారి వినోద్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 29 : మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకుల నుండి వచ్చే నీరు అపరిశుభ్రంగా వస్తున్నాయని గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నీలో వాటర్ ట్యాంకులకు ఎక్కించడం వల్ల నీరు కలుషితంగా వస్తున్నాయి. వాటర్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి బీజింగ్ పౌడర్ తో శుభ్రం చేసి ప్రజలకు శుభ్రమైన నీళ్లు అందిస్తే వైరల్ వ్యాధులు కొంతమేరకు అరికట్టవచ్చు. అలాగే బగలాముఖి ఆలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నీళ్లు వారానికి నాలుగు రోజులు మాత్రమే రావడం జరుగుతుంది. కావున ప్రతిరోజు వచ్చే విధంగా సహకరించి, అలాగే వీధిలైట్లు వర్షం మీరు చేరి సరిగ్గా గ్రామంలోని వీధులలో రావడం లేదు. వెంటనే మరమ్మత్తులు చేయించి కాంతివంతంగా వెలిగే విధంగా చూడగలరని శివంపేట ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

# శ్రీనిధి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుశ్రీనిధి పాఠశాలలో ప్రముఖ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శ్రీ బి.అంజన బాబు మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తి, భారతదేశానికి ఆయన చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు.పాఠశాల పి.డి కె.ప్రవీణ్ కుమార్ మరియు పి.ఈ.టి ఎస్ కె కరిష్మా క్రీడలు కలిగించే ఆరోగ్య ప్రాముఖ్యత టీమ్ వర్క్ పట్టుదల వంటి విలువలను వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి ఎహె.చందు ఇంచార్జ్ ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు క్రీడా విలువలు ఆరోగ్య పద్ధతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తిని తెలియజేయడం జరిగింది.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, 23 సంవత్సరాలుగా గణపతి

## నవరాత్రి ఉత్సవాలు,సత్తుపల్లి ఆగష్టు 29



,ప్రజా గొంతుక న్యూస్ :నిత్యాన్నదానం , సాంస్కృతిక నృత్యోత్సవం, ప్రసన్న గణపతి లో ప్రత్యేకత ఇది.సత్తుపల్లి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి,సత్తుపల్లి శివారులో రెండు ఎకరాల స్థలములు నిర్మాణంలో గల ప్రసన్న గణపతి ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి కాదనకుండా భక్తులందరికీ నిత్య అన్న ప్రసాదం అందజేస్తున్నారు,ఈ ప్రాంతంలోని భక్తులు, దాతలు తమ వంతుగా దీనికి సహకారం అందిస్తున్నారు. వంట మేస్త్రులు సైతం రోజుకు కొందరి చొప్పున ఉచితంగా సేవలు అందిస్తున్నారు . ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల భక్తులు సేవలందిస్తున్నారు. చెడుకుతావు లేని సాంస్కృతిక ఉత్సవాలు . సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ విద్యాసంస్థలు,ట్రస్మా ఆధ్వర్యంలో ప్రసన్న గణపతి క్షేత్రంలో అసభ్యత, అశ్లీలత( చెడు) కు తావు లేకుండా ఆధ్యాత్మిక, దేశభక్తి, సామాజిక , నైతిక, మానవీయ విలువలు పెంపొందించే కూచిపూడి, జానపదం తదితర సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు కొన్ని పాఠశాలలు చొప్పున ఈ యజ్ఞంలో భాగస్వాములు అవుతున్నాయి. గణపతి మాలధారణ చేసిన భక్తుల ఆధ్యాత్మిక భజనలు, సంకీర్తనలు, ప్రదర్శనలతో భక్తులను అలరింప చేస్తున్నారు.గణపతి మాల ధారణ చేసిన సుమారు 100 మంది భక్తులు ఇక్కడ సేవకులుగా ఉండటం విశేషం.



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ని కలిసిన త్రిబులార్ బాధిత రైతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్మునుగోడు నియోజకవర్గం, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన త్రిబుల్ ఆర్ బాధిత రైతులు.మునుగొడు ఎమ్మెల్యే రాజ గోపాలరెడ్డి మాట్లాడుతూగత టిఆర్ఎస్ ప్రభుత్వం, టిఆర్ఎస్ నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై త్రిబులార్ అలైన్మెంట్ ను మార్చారు.ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి ఏం తెలియనట్లు మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారు. గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకయింది.మీకు నాయ్యం జరగాలనేదే నా కోరిక,మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తాను.త్రిబులార్ భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకున్న రాజ్ గోపాల్ రెడ్డి.కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచన మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తా.రేపు అసెంబ్లీలో ముఖ్యమంతి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఒక పార్టీకి కాదు,నేను మునుగొడు ప్రజలందరికి ఎమ్మెల్యే ను నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను రైతుల బాధలు నాకు తెలుసని అన్నారు.




# క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం

షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. కమల షాద్‌నగర్, ఆగస్టు 29 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుక విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని రగిలించింది.కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. కమల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరయ్యారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థులు చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో–కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో తమ ప్రతిభ చాటారు.తరువాత విజేతలకు ప్రిన్సిపాల్ కమల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు.చదరంగం కోచ్ జగన్ మాట్లాడుతూ, “చదరంగం కేవలం ఆట మాత్రమే కాదు. అది మానసిక సామర్థ్యాన్ని పెంచే మేధో వ్యాయామం. ప్రతి కదలికలో ముందుచూపు, సహనం, వ్యూహాత్మక ఆలోచన అవసరం. ఈ క్రీడ క్రమశిక్షణ, ఏకాగ్రత, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది” అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి కళాశాలకు కీర్తి తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కమల మాట్లాడుతూ “క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యం కూడా క్రీడల ద్వారా పెరుగుతుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డా. శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాంప్రసాద్ బత్తుల శ్రవణ్ బడుగు జనార్ధన్

# కుటుంబ సభ్యులను పరామర్శించిన కోమటిరెడ్డి రాజగొపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు శికలమట్ల రాంప్రసాద్ ఇటీవల అకాల మరణం చెందగా శుక్రవారం రోజు చౌటుప్పల పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి డాక్టర్ రాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి. అనంతరం డాక్టర్ రాంప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్న రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం గ్రామంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీహరి కుమారుడు బత్తుల శ్రవణ్ ఇటీవల అకాల మరణం చెందగా శుక్రవారం రోజు ధర్మోజీగూడెం లోని వారి నివాసానికి వెళ్లి బత్తుల శ్రవణ్ మరియు ఎల్లంబావి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బడుగు అశోక్ తండ్రి బడుగు జనార్దన్ గురువారం మృతి చెందగా శుక్రవారం ఎల్లంబావిలోని వారి నివాసానికి వెళ్లి బడుగు జనార్దన్,మరియు బత్తుల శ్రవణ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, శ్రీ సీతా రామచంద్ర స్వామీ దేవాలయ ఛైర్మన్ బొబ్బిల్ల మురళీ చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,హన్నుబాయ్,భార్గవ్,కంది భూపాల్ రెడ్డి గంజి కృష్ణ,సిలివేరు వెంకటేశం,రాఘవేంద్ర అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూరియా అందించే బాధ్యత కేంద్రానిదే



యూరియా కొరతలేకుండా తక్షణం రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేయాలి. బుర్ర శేఖర్రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ):శుక్రవారం రోజున మర్రిగూడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసి తాసిల్దార్ గారికి మేమోరండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు ఆ వలమిస్తున్నాయని వ్యవసాయ రంగంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు రైతులకు అదుగు మందు యూరియా అత్యంత అవసరమని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండిద్దామన్న పంటకు సరైన ఎరువులు యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం త్వరగా తీసుకుని వ్యవసాయ పరపతి సంఘాలతో రైతులకు సరిపడా అడుగుమందు యూరియాలను నిల్వ ఉంచాలని ప్రతి రైతుకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు అధికారుల వైఫల్యం కారణంగా ప్రైవేటు వ్యక్తులు తక్కువ ధరకు ఉన్న యూరియాను బ్లాక్ మార్కెట్ తరలించి అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. రైతులు గత్యంతరం లేక ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన అవసరం పరిస్థితి నెలకొందన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అడుగు మందులు నిల్వ ఉంచి రైతులకు సబ్సిడీ మీద ఎరువులు అందించాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల భిక్షం రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జక్కల అంజయ్య, అధ్యక్షులు జిట్టా బాలకృష్ణ, అబ్బన గోని కృష్ణయ్య, కర్నాటి అంజయ్య ,నజీర్ ,కొట్టం యాదయ్య ,మాధగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాటి విద్యార్థిగా నేడు ఎమ్మెల్యేగా

# శంకుస్థాపన చేయడం నాకెంతో సంతోషం.



ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు నూతనంగా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మాణానికి గాను శుక్రవారం ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పుడు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్, కాలేజ్ ని ఎంత సాధ్యమైతే అంతవరకు అభివృద్ధి చేస్తానని అన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులో ఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సముదాయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని తెలిపారు. ఈ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్, మార్కెట్ డైరెక్టర్ నన్ను, మొబీన్, చందు, కాలేజీ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్ట్ 29 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బిజెపి జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉప్పు రాజు మాతృమూర్తి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి రాజు ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, తాటికొండ రవి కిరణ్ బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నాయకులు హనుమాన్ల రమేష్, మోరే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో, మరణించిన చిన్నారి మృతి పట్ల, తీవ్ర దిగ్బ్రాంతి, తెలియజేసిన,డాక్టర్ :మట్టా దయానంద్:




సత్తుపల్లి ఆగష్టు 29, ప్రజా గొంతుక న్యూస్ :పాకాలగూడెం లో పాము కాటుతో మరణించిన చిన్నారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి,తెలియజేసిన, ఎమ్మెల్యే మట్టా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మట్టా దయానంద్: సత్తుపల్లి మండలం,పాకాలగూడెం గ్రామం లో ,సత్తుపల్లి మండలం పాకాలగూడెం గ్రామం లో రాత్రి పూట ఇంటిలో కింద నిద్ర పోతు ఉండగా గౌర గోపి, నాగ మౌనిక గారి కుమార్తె లోహిత 5 సం, పై పాము కాటు వెయ్యగా చిన్నారి మృతి చెందటం తో మరియు తల్లి నాగ మౌనిక ని, కూడా పాము కాటు వెయ్యటం తో తల్లి కూడా వైద్యం చెయ్యటం జరిగింది.వారు ఆరోగ్యం గా కోలుకోవటం జరిగింది.వారి కుటుంబం లో నెలకొన్న విషాద సంఘటన కారణం, గా శుక్రవారం,పాకాలగూడెం గ్రామం లో వారి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించిన.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, గ్రామస్తులు సుభాని, బాషా,తానీషా, అప్పారావు, శ్రీను, మల్లేశ్వరరావు, మురళి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వల్ల రోడ్డు పై వెళ్తున్న నీటిప్రవాహన్ని పరిశీలిస్తున్న.




ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్:సత్తుపల్లి ఆగష్టు 29, ప్రజా గొంతుక న్యూస్ వేంసూరు మండలం కందుకూరు గ్రామం ఎస్ సి, కాలనీ నందు భారీ వర్షాల కారణంగా రోడ్డుపై వెళు న్న నీటి ప్రవాహాన్ని పరిశీలించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహేశ్వరం తహసిల్దార్ ని సన్మానించిన.. టి యాదేశ్

మహేశ్వరం మండల్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అప్పల నాయుడుని మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ సన్మానించారు ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలనికి నూతనంగా విచ్చేసిన మండల తహసీల్దార్ ని బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది..ఎమ్మార్వో తో మాట్లాడుతూ మండలం లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని, బూ బారతి లో తప్పులను సవరించాలని కోరడం జరిగింది. దానికి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి తప్పకుండ సమస్యలను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది.. ఏ సమస్యలు ఉన్న మా ద్రుష్టి కి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్ , మండల అధ్యక్షులు యదేశ్ , నర్సింహా, కర్ణాకర్, శేఖర్, మల్లేష్, పాండు,మాధవ్,పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శుక్రవారం ఓదెల మండలంలోని అన్ని పాఠశాలలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యం సమతౌల్యం కోసం క్రీడలు అత్యవసరమని భావించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు.మోడల్ స్కూల్ ఓదెలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తరఫున ప్రేమ్ సాగర్ రెడ్డి చేతుల మీదుగా క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో రెండు వాలీ బాల్స్, రెండు వాలీ బాల్ నెట్స్, రింగులు, స్కిప్పింగ్ తాళ్లు, చెస్ బోర్డులు తదితర సామాగ్రి విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై. రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు తోడ్పడతాయని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, పి.ఇ.టి. శ్రీ కుమార్, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యతో పాటు క్రీడలలోనూ ముందంజలో నిలిచి భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవాలని ఆకాంక్షించారు



# చిల్లం చర్ల రామారావును పరమార్శించిన డా”అనిల్ గుప్తాసమ్మిగౌడ్‌చిలువేరు

కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు, వారి పిల్లలు శ్వేత, శ్రావ్య లను పరామర్శించి,వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సమత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా. ఈ పరమార్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వర్షానికి చెదిరిపోయిన రహదారి రాకపోకలకు అంతరాయం



షాద్ నగర్. ప్రజా గొంతుక చౌదర్‌గూడ మండలం: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చేన్నారెడ్డిగూడ%–%చెగిరెడ్డిఘనపూర్ రహదారి,జాకారం%–%గుంజలపాడు%–%ఎల్కగూడెం%–%పద్మారం రహదారి, లల్పాడు%–%తుమ్మలపల్లి, వేనికిర్యాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గుంతల మయంగా మారిన రోడ్లపై వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారడంతో బస్సు సర్వీసులు నిలిపివేయబడ్డాయి. ఫలితంగా విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యపై ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తూ, “గడిచిన పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వెంటనే రహదారుల మరమ్మత్తులు చేపట్టాలి” అని డిమాండ్ చేశారు.బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... “గుంతల కారణంగా ప్రమాదాలు తప్పవు. అధికారులు రహదారులు సరిచేస్తేనే మళ్లీ సర్వీసులు ప్రారంభిస్తాం” అని తెలిపారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో ఘనంగా వినాయకుని నిమజ్జనం




మహమ్మదాబాద్ ఆగస్టు 29 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంమన సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, మన దేశాయిపల్లి ఎక్స్ రోడ్లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.స్కూల్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శ్రీ గణేశ స్వామి విగ్రహానికి మూడు రోజులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. విద్యార్థులు గణపతి స్తోత్రాలు, పాటలు ఆలపించి వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు.తదనంతరం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమం ముగింపులో, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి భక్తి గీతాలు పాడుతూ, ఊరేగింపుగా గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి, భక్తి, ఐక్యత విలువలను పెంపొందించడం మా ప్రధాన ఉద్దేశ్యం అని ప్రిన్సిపల్ ప్రహ్లాద్ రెడ్డి అన్నారుఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, కృష్ణ, కృష్ణవేణి, రాధ, ఉపాధ్యాయులు, రాజు, సువర్ణ, రాధ, ప్రవళిక, కృష్ణమ్మ, మనీషా, నాగలక్ష్మి, కవిత, అస్మిత, షాజిదా బేగం, అర్చన, చెన్నమ్మ, తిరుమలయ్య, సంతోష్ రెడ్డి, సత్తయ్య,విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు



# ఘనంగా చిన్నగోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజా గొంతుక:శంషాబాద్: చిన్నగోల్కొండ సహకార బ్యాంక్ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు శంషాబాద్ మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దవణాకర్ గౌడ్‌తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, “రాబోయే రోజుల్లో దవణాకర్ గౌడ్ రాజకీయంగా మరింత ఎదగాలని” ఆకాంక్షించారు. ఈ వేడుకలకు శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు తదితరులు హాజరై దవణాకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.






# బేతుపల్లి చెరువు వద్ద నిమజ్జన ఘాట్ ను, పరిశీలించిన,

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.సత్తుపల్లి ఆగష్టు 29,ప్రజా గొంతుక న్యూస్:సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు లో గణేష్ నవరాత్రులు అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ముందుగానే%స్త్ర% ప్రజలు సంరక్షణ నార్థం,బేతుపల్లి ఘాట్ వద్ద ప్రస్తుత పరిస్థితులు స్వయంగా పరిశీలించిన అనంతరం అలుగు ను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు,సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, అప్పారావు, సాయిలు, జయరాజు, సుభాని, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలిపించుకుందాం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం,ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లోకల్ బాడీ ఎలక్షన్స్ దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని నాయకులకు కార్యకర్తలకు సలహాలు సూచనలు చేస్తూ మండలంలో జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు నెంబర్లతో సహా ప్రతిఒక్క స్థానంలో ఒక్కరే అభ్యర్థి నిలబడాలి ఆ నిలబడ్డ అభ్యర్థిని గెలిపించుకునే ప్రయత్నం చేయాలన్నారు...అలాగే ఓటర్ లిస్ట్ ల విషయమై నాన్ లోకల్ ఓట్లను గుర్తించి ఎంపీడీవో కి నివేదిక అందజేసి వాటిని ఎట్టి పరిస్థితుల్లో తొలగించే విధంగా చర్యలు తీసుకోమని చెప్పామన్నారు..అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క అభ్యర్థిని గెలిపించుని సబితా ఇంద్రారెడ్డి కి బహుమతిగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలోలి పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ రామకృష్ణారావుకు పదవీకాలం పొడిగింపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :– తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సర్వీసును మరో 7 నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు సీఎస్‌ను కలిసి అభినందనలు తెలిపారు. అధికార వ్యవస్థకు మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తూ, పాలనాపరమైన నైపుణ్యంతో రాష్ట్ర అభివృద్ధికి రామకృష్ణారావు అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఆయన పదవీకాలం పొడిగింపునకు హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ లోని త్రినిటీ పాఠశాలలో భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ యొక్క జన్మదినంను పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు మరియు ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి మల్లఖంబ్,కబడ్డీ,తైక్వాండో, ఖోఖో, కరాటే, వాలీబాల్,క్రికెట్ క్రీడల్లో పాల్గొన్న త్రినిటి పాఠశాల విద్యార్థులను అభినందించారు మరియు విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.పాఠశాల చైర్మన్ కె. వి. బి కృష్ణారావు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ దేశానికి ఎంతో సేవ చేశారని ఒలంపిక్స్ లో భారత జెండాని ఎగరవేశారని విద్యార్థులకు తెలిపారు. క్రీడాకారులు అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో మరింత రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్,వెంకటేష్, గోపాల్,నరేష్, చందర్,గోవింద్,అరుణ, స్వరూప,స్వాతి,ఇందు, మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్.కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో కులకచర్ల మండల స్థానిక సంస్థల కో కన్వీనర్ గా మండల సీనియర్ నాయకులు గాదె మల్లేష్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు సమక్షంలో నియామక పత్రం అందజేస్తూ,ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.వారికి కులకచర్ల మండల పార్టీ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, స్థానిక ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపే ప్రతి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు,మైనార్టీ మోర్చా నాయకులు రజక్ పాష,వెన్న చెడు వెంకటేష్,మల్లేష్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ



– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంసెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సాహిత్యంపై పట్టు సాధించాలంటే తెలుగుపై పట్టు రావాలి.

కవులు,కళాకారులకు గుర్తింపు తెలుగు ద్వారానే.!తెలుగు భాషను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.!సోదమ్మ వేశాదారణలో అకట్టుకున్న 8వ తరగతి విద్యార్థిని శ్రావణి.తెలుగు భాషను ప్రేమిద్దాం...భావితరాలను బతికించుకుందాం.!ఘనంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు.!ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో చిన్నారులకు సన్మానం.!రంగారెడ్డి,ఆగస్టు 29(ప్రజా గొంతుక) నిర్వీర్యమై పోతున్న మన తెలుగు భాషను బ్రతికించుకునె బాధ్యత,తెలుగు భాష వికాసానికి కృషి చేయవలసిన బాధ్యత భావిభారత పౌరులుగా విద్యార్థులకు ఉంది అని,విద్యార్థులు కూడా మంచి కవులు,కవయిత్రులు,రచయితలు కావాలని అందుకు ఉపాధ్యాయుల సహకారం,ప్రోత్సహం ఎంతగానో ఉంటుందని అన్నారు ప్రిన్సిపాల్ మాలతీ...తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు.మొదటగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్ప మాలాలంకరణ గావించి,దీప ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ఆరంభించారు.ఇందులో భాగంగా 8వ తరగతి,పదవ తరగతి విద్యార్థులు వారి యొక్క నృత్య సామర్థ్యాన్ని తెలుగు భాష ప్రాముఖ్యతలపై నృత్యాలు ప్రదర్శించడం జరిగింది.ముఖ్యంగా ఎనిమిదవ తరగతి శ్రావణి చిన్నారి సోదమ్మ వేషంతో అందరిని అలరించింది.తెలుగు భాష ఉపాధ్యాయులకు సోది చెప్పి హాస్యాన్ని పండించడం జరిగింది..చిన్నారి నికిత పద్యాల పోటిలలో పాల్గొని బహుమతిని పొందడమే కాకుండా తన చెప్పిన పద్యాలను అనర్గళంగా అందరి ముందు వినిపించింది..అనంతరం తెలుగు భాషాపాధ్యాయురాలు శ్రీమతి స్వప్న తెలుగు భాషలో ఉండే సామెతలు,నుడికారాలు,జాతీయాలు వాటి ప్రాముఖ్యతను గురించి తెలుగు భాషా సౌందర్యం గురించి వివరించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు కొన్ని పొడుపు కథలు వినిపించడం జరిగింది.నన్నయ తిక్కన కాలంనాటి గ్రాంథిక భాష పామరులకు చేరువగా లేదని వ్యవహారిక భాషా ఉద్యమానికి అడుగుడినటువంటి వారు మన గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు అని,వారిని ఈ సందర్భంగా వారి గొప్పతనాన్ని,వారు చేసిన కృషిని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీ మాలతి మాట్లాడుతూ,,,విద్యార్థులు చక్కగా తెలుగులో రాయడం చదవడం ఉచ్చరించడం నేర్చుకుంటే విద్యార్థుల యొక్క వ్యక్తి వికాసమే కాదు వ్యక్తిత్వ వికాసం కూడా తెలుగు భాష ద్వారా పెంపొందించవచ్చని సూచించారు.అనంతరం తెలుగు అధ్యాపకురాలు,పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.ప్రణీత చక్కటి పద్యాలలో అదేవిధంగా కవితలలో గిడుగు రామ్మూర్తి గారి గొప్పతనం తెలుగు భాషకు ఆయన చేసిన కృషిని గురించి చెప్పడం జరిగింది.తెలుగు భాష దినోత్సవ ప్రాముఖ్యత చిన్నారులకు వివరించారు.మన తెలుగు భాషను పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలుగు భాష ప్రాచీన భాష అని వివరించారు.వ్యవహారిక తెలుగు భాషను గ్రాంథికం నుంచి వేరు చేసింది గిడుగు వెంకట రామ్మూర్తి అని తెలిపారు.అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు,గిడుగు వెంకట రామ్మూర్తి వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి..తెలుగు భాష ఉపాధ్యాయులు అయిన ప్రణీత స్వప్న భాగ్యలక్ష్మి టీచర్లను అభినందించి వారి ప్రోత్సాహంతో విద్యార్థులందరూ కూడా ఇంకా ఎన్నో కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.తెలుగు భాష గొప్పతనం గురించి తెలుగు భాష లిపి గురించి భాషా సాహిత్యం వికాసం గురించి శ్రీమతి భాగ్యలక్ష్మి అద్భుతంగా ప్రసంగించి,తెలుగు భాషా వికాసానికి కృషి చేయాలని సూచించారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ పోటీలు పద్యాలు కథల పోటీలు నిర్వహించడం జరిగింది.అందులో గెలుపొందినటువంటి విద్యార్థులకు చక్కటి బహుమానాలు అందజేశారు.విద్యార్థినులు ఆట పాటలతో సందడి చేశారు.ఉపన్యాసం అనంతరం పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు...



# జాతీయ ఐక్యత జాగృతి ప్రధాన లక్ష్యం ఇంకా పని చేస్తున్నాం.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయిఫోటో, రైటప్: మాట్లాడుతున్న కిషన్ రెడ్డి , (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపాలిటీలో.. గంగాపురం కిషన్ రెడ్డి మాట్లాడుతూ...విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు ముందు వరుసలో ఉన్నాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్రం సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి బాలుర వసతి గృహం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి హాజరై వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసమే ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ జాతి వికాసంలో సరస్వతీ శిశు మందిరాలు తమదైన ముద్రను వేస్తున్నాయన్నారు.మిగతా అన్ని పాఠశాలలకు భిన్నమైన ప్రణాళికతో విద్యాబోధన సాగిస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ స్థాయిలో, ఏ సంస్థలో పనిచేస్తున్న జాతి ఐక్యత, జాగృతి ప్రధాన లక్ష్యాలుగా తమ నడవడికను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వసతి గృహం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన వసతి సదుపాయాలను అందిస్తుందని ఇటువంటి సదుపాయాల ద్వారా విద్యార్థులు మరింత శ్రద్ధతో విద్యాభ్యాసం చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , విద్యాపీఠం యొక్క తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగం సుధాకర్ రెడ్డి , విద్యాపీఠం నాదర్గుల్ అధ్యక్షులు రమేష్ గుప్తా , క్షేత్ర సేవ ప్రముఖు విద్వాన్ రెడ్డి , చీఫ్ అడ్వైజర్ సుందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి , కార్యదర్శి విష్ణువర్ధన్ రాజు , కొండ కళ్యాణ్, జాయింట్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సంగ్ పరివార్ నేతలు పాల్గొన్నారు.




# త్రినిటి పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న త్రినిటీ పాఠశాలలో శుక్రవారం రోజు తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డైరెక్టర్ కం ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేశారు.దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగుకు ప్రాధాన్యతనిస్తూ ప్రవర్తించాలని విద్యార్థులకు గొప్పగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు తెలుగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# అరోరా లీగల్ కాలేజీలో గణపతి పూజ వేడుకలు

విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి %-% టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్బండ్లగూడ, ఆగస్టు 29(ప్రజా గొంతుక)అరోరా లీగల్ కాలేజీలో గణపతి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ వేడుకలో టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% "చదువుతో పాటు దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం లా విద్యార్థుల ప్రధాన బాధ్యత. సమ సమాజ నిర్మాణంలో అందరూ ఒకటే అనే విషయాన్ని సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందకరమైన విషయం" అని అన్నారు.కార్యక్రమంలో రమేష్ గౌడ్, కర్ణాకర్, శివతేజ, అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 20 రోజులుగా ఇంటికి తిరిగి రాని వృద్ధుడు పోలీసులకు ఫిర్యాదు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...21.05.2025 సాయంత్రం 7 గంటలకు రవిరాల గ్రామం దేవేంద్రనగర్ కాలనీకి చెందిన చెల్ల సురేష్ (వయసు 30 సంవత్సరాలు మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.సుమారు 20 రోజుల క్రితం తన తండ్రి చెల్ల కిషన్ కృష్ణ వయసు 60 సంవత్సరాలు తిరుపతికి వెళు_న్నానని పొరుగువారికి చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయారని,ఆ తరువాత ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.బంధువులు,పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఇంతకుముందు కూడా రెండు నెలల క్రితం తన తండ్రి ఇంటి నుండి వెళ్లిపోయి, అప్పట్లో మిస్సింగ్ కేసు నమోదు కాగా 15 రోజులకు తిరిగి వచ్చారని తెలిపాడుభాషలు: తెలుగు, హిందీ,దుస్తులు: తెల్లటి షర్ట్, నల్లటి ప్యాంటు.ఫిర్యాదు మేరకు పోలీసులు గా కేసు నమోదు చేసి,దర్యాప్తును వాసి కె.ఏ. తహేరా బేగంకి అప్పగించారు.



# ప్రతి ఒక్క అధికారి విధులను పకడ్బందీగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ ,ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో రెండు స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు మండల విద్యాధికారి నోముల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగి ఏడవ తరగతి చదివిన 18 నుంచి 45 ఏళ్ల లోపు మహిళలు తమ దరఖాస్తులను కేజీబీవీలో సెప్టెంబర్ 5వ తేదీలోగా అందజేయాలని కోరారు. రూ. 9700 వేతనం చెల్లించబడుతుందని తెలిపారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం30 ఆగస్టు 2025

## ఫ్రెండ్స్ యూత్ గణేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 29నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్ నందు ఫ్రెండ్స్ యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాలియా సీఐ సతీష్ రెడ్డి ,మరియు ఎస్సై సాయి ప్రశాంత్,ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మరియు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సంతోషి మాత దేవాలయంలో శుక్రవారం పూజలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని శ్రీ సంతోషిమాతకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన బంక మట్టి విగ్రహం వద్ద గణపతి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మూల విరాట్ శ్రీ సంతోషిమాతకు, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉపకోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బెలిదే అశోకు, పబ్బా ప్రకాష్ రావు, కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్,ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి నాగమణి ,కక్కిరెనీపద్మ, కర్నాటి సూర్యకళ, గాయం శ్రీదేవి భక్తులు బిక్కుమల్ల సంతోష్,ముదిరెడ్డి ప్రభావతి, కంచర్ల లీల, గుండా సువర్ణ, మహంకాళి కవిత ,బోనగిరి నాగలక్ష్మి, పెండ్యాల సంయుక్త, దేవాలయ సహాయ అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## నిరంతర వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ప్రజాగొంతుక (హవేలీఘన్పూర్ ఆగస్టు 29)హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో పరిశీలించిన కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జి పరిశీలించారు. అర్మీ బృందం చేపట్టిన చర్యలు పరిశీలించారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించారు. బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవిపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.వెంట తహసీల్దార్ సింధు రేణుక, డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

ఉచిత కంటి వైద్య శిబిరానికి 33 వ వార్డు ప్రజలుప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు29) సూర్యాపేట: జిల్లా కేంద్రం 60 ఫీట్ రోడ్ లోని త్రివేణి హైస్కూల్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 33 వ వార్డు ప్రజలు హాజరైనట్లు వార్డు ఇంచార్జ్,లయన్స్ క్లబ్ మీడియా ఛైర్మన్ మీలా వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యల మీద పరీక్షలు చేయించుకోని కంటి వైద్య నిపుణులు సూచనల మేరకు వార్డు ప్రజలకు డ్రాప్స్, కళ్ల జోడ్లు అందజేశారని,కంటి సమస్యల తీవ్రత ఉన్న వారికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు.









## మహేశ్వరం మండలంలో యువతి గల్లంతు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఇమాముగూడ గ్రామానికి చెందిన ఇంద్రబిషువర్మ శంకర్ (26) తన భార్య సంఘన కామి (20) కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎనిమిది నెలల క్రితం నేపాల్ రాష్ట్రం నుండి వచ్చి ఇమాముగూడలో నివసిస్తూ,భవానీ రెస్టారెంట్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తున్న దంపతులు 13.10.2024న ఉదయం ఇంట్లో ఉన్న సమయంలో,ఫిర్యాదుదారు బయటికి వెళ్ళి వచ్చేసరికి భార్య కనిపించలేదు.పరిసరాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో,తన మొబైల్ ఫోన్ (నంబర్: 7200627624) మరియు రూ.15,000 నగదుతో ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలిసింది.కాల్ చేసినప్పటికీ మొబైల్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిపారు.తప్పిపోయిన మహిళ వివరాలు:వయస్సు: 20 సంవత్సరాలు,ఎత్తు: 5 అడుగులు,రంగు: తెలుపు,మాట్లాడే భాషలు: హిందీ, నేపాలి,దుస్తులు:టీ-షర్ట్, నైట్ ప్యాంట్.ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు




## డీఎస్‌సీడీవోగా మండల రవీందర్ బాధ్యతల స్వీకారం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మంచిర్యాల జిల్లాలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారిగా విధులు నిర్వర్తించిన మండల రవీందర్, ఇటీవల పదోన్నతి పొంది జిల్లా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ అధికారిగా (డి ఎస్ సి డి ఓ) పెద్దపల్లి జిల్లాకు నియమితులయ్యారు. శుక్రవారం ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నియామక పత్రాన్ని అందించి, అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,, మండల రవీందర్ జిల్లాలోని షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి అర్హతగల వ్యక్తి దాకా చేర్చడమే నా ప్రధాన లక్ష్యం. అన్ని కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేసి, అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు తీసుకెళ్లడం కోసం సమిష్టిగా కృషి చేస్తాం అని అన్నారు. జిల్లాలోని అధికార యంత్రాంగం, సిబ్బంది సహకారంతో నిరంతరం శ్రద్ధ, కృషి చూపుతూ మంచి పరిపాలన అందించడానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు29) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ లో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు 13వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం గణేశుడిసన్నిధిలో ఘనంగా మహిళలచే కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేసే కుంకుమార్చన లో మహిళలు సామూహికంగా పూజలో పాల్గొనడం ద్వారా భక్తులు విఘ్నేశ్వరుడి అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. ఈ కుంకుమార్చనతో కోరిన కోరికలు నెరవేరుతాయని శ్రేయస్సు, సంపద, అదృష్టం ఆటంకాలు తొలగిపోతాయని తెలిపారు. వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముప్పారపు నాగేశ్వరరావు, ఉప్పల సత్యనారాయణ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం, నాగరాజు, మాధవరెడ్డి, శ్రీనివాస్, శరత్, శివ, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రవణ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీలను నిర్మించాలి..

రోడ్డుపై ఉన్న బురదలో నాట్లు వేసి నిరసన సిపిఎం...నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు :29 డ్రైనేజీలు లేక మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపై నిలిచి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే డ్రైనేజీలను నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రేగలగడ్డ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కొద్దిపాటి వర్షానికి రోడ్లపై నీళ్లు నిలిచి రాకపోకలకు ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని, ఇండ్ల నుంచి వచ్చిన మురుగునీరు డ్రైనేజీలు లేక బజారులకుండా పారుతున్నాయని, నిత్యం బురద మయంగా మారిన రోడ్లమీద నేను నడవాలి చూస్తుందని, ఎక్కువ కాలం నిలిచి కంపు వాసన వస్తున్న పట్టించుకున్న వారే లేరని వారన్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని, సీజనల్ వ్యాధుల విజృంభించక ముందే అధికారులు అప్రమత్తమై సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలోని వీధులన్నీ పరిశీలించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకొని అనంతరం మురికికుపాలు గా మారిన వీధులలో గ్రామంలోని ప్రజలతో కలిసి బురదలో నాట్లు వేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నలబోతు సోమయ్య, జగతి, బలరాం, శ్రీలక్ష్మి, గంగరాజు, మాతంగి ఏడుకొండలు, లింగంపల్లి ముత్తయ్య, ముంత మారయ్య, కొండలు, కదారి మల్లయ్య, శ్రీను, నాగరాజు, సావిత్రమ్మ, లింగమ్మ, వెంకమ్మ, జంగిల్ సైదమ్మ,, వాగుడొతు మంగీతి తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవా పురస్కారం అందుకున్న సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ అవార్డును అందుకున్నారు. నిత్యం గీతా కార్మికుల సమస్య కోసం పోరాటం చేస్తూ గీత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తూ కార్మికులను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న రంజిత్ గౌడ్ కు ఈ అవార్డును అందజేయడం జరిగింది. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.







## గణేష్ నిమర్జనాలకి రాయసముద్రం చెరువు సర్వం సిద్ధం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం ఆగస్టు 29,గణపతి నవరాత్రుల సందర్భంగా ఈరోజు నుంచి జరగనున్న వినాయక నిమజ్జనం నేపథ్యంలో రామచంద్రపురం డివిజన్ లో ఉన్న ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద నిర్మించిన కోనేరు వద్ద జిహెచ్ఎంసి ద్వారా జరుగుతున్న ఏర్పాట్లను దగ్గర ఉండి పరిశీలించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డపుష్పనగేష్.భక్తులకు ఎలాంటి ఇబ్బందిలు కలగకుండా చర్యలు తీసుకోవాలని క్రేన్ ఆపరేటర్స్ కు సూచించారు.అలాగే ఎవ్వరినీ కోనేరు లోపలకు రాకుండా చూడాలని,చెరువు లో నీరు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఎవ్వరిని చెరువు వద్దకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు.అలాగే తెలంగాణ పోలీస్ విభాగం ద్వారా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు ఏర్పాట్లను కూడా పరిశీలించారు.వారితో జిహెచ్ఎంసి ఏఎంవోహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,ఎస్ఆర్పి మల్లికార్జున్,ఏఈ దివ్య,ఏఈ తిరుపతయ్య,సూపర్వైజర్లు మల్లికార్జున్,ఇజాజ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,చిగురు శ్రీను,అప్పల భాస్కర్,కిరణ్ గౌడ్,రాములుయాదవ్,సామ్రాట్,సుంకుస్వామి,రఫీక్,మల్లేష్,హన్మంతు తదితరులు.

RNI:TGTEL/25/A1032
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## భారీవర్షాలకు దెబ్బదిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి.సీ.పీ.ఐ(ఎం)
## జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



,సత్తుపల్లి ఆగష్టు 29, ప్రజా గొంతుక న్యూస్ :ఎక్కువగా దెబ్బతిన్న పెసరసం ప్రభుత్వం మద్దతు ధరకు కొనాలి యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలం: ఇంకా అలస్యం చేకుండా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపండి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక రాని వీరవెంకయ్య (ప్రజా సంఘాల) భవన్లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు అధ్యక్షతన జరిగిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశంలో నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారీవర్షాల ప్రభావం పెసర పంటను పూర్తిగా దెబ్బతీసిందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా సుద్దతు ధరకు పెసరను ప్రభుత్వం కొనుగోలు చేయించాలని నున్నా కోరారు. పెసర తరువాత పత్తి పంటకు కూడా భారీ నష్టం వాటిల్లిందన్నారు. వరి, ఇతర పంటలు వరద ముంపుకు గురయ్యాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పడటంతో రైతులకు భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న అన్ని పంటలకు నష్ట పరిహారం అందించాలని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా కొరతను తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే తెలంగాణలో యూరియా కొరతను సృష్టించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వాల్సి ఉండగా 30వేల మెట్రిక్ టన్నులను మాత్రమే ఇప్పటి వరకు ఇచ్చిందన్నారు. రాయితీల నుంచి తప్పించుకొనేందుకే కేంద్రం యూరియాపై కృత్రిమ కొరతను సృష్టించిందని నాగేశ్వరరావు ఆరోపించారు. యూరియా కొరత లేదంటూ ప్రభుత్వం, వ్యవసాయశాఖ అధికారులు మొదట్నుంచీ చెప్పుకుంటూ వస్తున్నారన్నారు. రైతులకు ప్రస్తుతం యూరియా అత్యవసరం ఏర్పడంతో కేంద్రం ఇవ్వలేదని తప్పించుకొనేందుకు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. రాష్ట్ర అవసరాల మేరకు యూరియాను ముందస్తుగానే అప్రమత్తతతో సీజనుకు తగ్గట్టుగా ఒక ప్రణాళికా బద్ధంగా అందుబాటులో ఉంచుకోలేక పోయారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయాలు మానుకొని రైతులకు యూరియా అందించాలని, ఈ విషయంలో రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రత్యేకించి దొరవ చూపించి కేంద్రం నుంచి యూరియాను తెప్పించాలని నాగేశ్వరరావు కోరారు. ఇంకా అలస్యం చేయకుండా స్థానిక సంస్థలకు. ఎన్నికలు జరిపించి స్థానిక పరిపాలనను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇప్పటికే గ్రామాల్లో అపారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం బ్లీచింగ్ చల్లేందుకు కూడా పంచాయతీల్లో డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. స్థానిక సంస్థలకు తక్షణమే ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల కార్యదర్శులు జాజిరి జ్యోతి, గాయం తిరుపతిరావు, మాదాల వెంకటేశ్వరరావు, అయినాల రామలింగేశ్వరరావు డివిజన్ కమిటీ సభ్యులు రావుల రాజబాబు, తన్నీరు కృష్ణార్జునరావు, నల్లమోతు మోహన రావు, పాకలపాటి ఝాన్సీ, మిట్టపల్లి నాగమణి పాల్గొన్నారు.






## ముంపుకు గురైన గ్రామాలను పరిశీలించిన

సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 29)మెదక్, కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కు ప్రజలు ఇబ్బంది పడటం వలన సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం నాడు పర్యటించారు. హవేలీ ఘనపూర్ మండలం పోచమ్మరల్ బూరుగుపల్లి గాజిరెడ్డిపల్లి వాడి రాజపేట తదితర ముంపుకు గురైన గ్రామాల ను పరిశీలించారు సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మెదక్ కేవల్ కిషన్ భవనంలో విలేఖరితో మాట్లాడుతూ ముంపుకు గురైన ప్రాంతాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ముందస్తు చర్యలో భాగంగా అధికారులు పట్టించకపోవడం పట్ల మెదక్ జిల్లాకు తీరని నష్టం జరిగిందని అన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న అధికారులు స్పందించకపోవడం వరదల్లో చిక్కుకొని ప్రాణాలు పోయినా అధికార పార్టీకి చెందిన ఏ నాయకులు ప్రజలకు ఎలాంటి సాయం అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముంపుకు గురైన గ్రామాల ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేకుంటే వారి కోసం రోడ్డుకి ఉద్యమం చేపట్టి అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, అడువయ్య , సిపిఎం జిల్లా కార్యదర్శి నరసమ్మ , కామారెడ్డి జిల్లా కార్యదర్శి శేఖర్ , సిపిఎం కార్యవర్గ సభ్యులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## అరోరా లీగల్ కాలేజీ గణపతి పూజలో పాల్గొన్న టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 29:) బండ్లగూడలోని అరోరా లీగల్ కాలేజీలో నిర్వహించిన గణపతి పూజ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ:-చదువుతోపాటు దేశ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత లా విద్యార్థుల పైన ముఖ్యంగా ఉంది.సమ సమాజ నిర్మాణంలో అందరూ సమానులనే విషయాన్ని సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషకరం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రమేష్ గౌడ్,కర్ణాకర్,శివతేజ,అరుణ్ కుమార్,ప్రేమ్ కుమార్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ ఉట్టిపడేలా వినాయకుడు



ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్), కోరుట్ల వినాయక చవితి సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయములో మట్టి గణపతి ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమీషనర్ మాట్లాడుతూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ కాలుష్యంపై మొక్కలు నాటడం, తడి, పొడి చెత్త వేరు చేయుట,100 రోజుల ప్రణాళిక మరియు పరిశుద్య పై అవగాహన చెప్పేలా ఏర్పాటు చేయడం చేసి,పట్టణములో మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.



## చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరెళ్ల సతీష్ రెడ్డి

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు

తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు మరియు అసెంబ్లీ నియోజకవర్గాలకు అదే విధంగా మండలాల వారీగా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల నియామకం చేపట్టడం జరిగింది ఇందులో భాగంగా చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల సతీష్ రెడ్డిని నియమిస్తూ మరియు మండల కోఆర్డినేటర్లుగా తాటిపల్లి గ్రామానికి చెందిన సుర సాయి కృష్ణారెడ్డి మరియు ముత్యంపేట గ్రామానికి చెందిన నల్ల సాయికిరణ్ ను నియమిస్తూ అదేవిధంగా ఆరు మండలాలకు చెందిన కోఆర్డినేటర్లను కూడా నియామకం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, చొప్పదండి నియోజకవర్గం లో మరియు ఆరు మండలాల కోఆర్డినేటర్స్ గా నియమితులైన అభ్యర్థులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి స్వగృహంలో శాలువాతో సన్మానించడం జరిగింది, ఇట్టి నియామకానికి సంబంధించి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కీ అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ కీ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## హరిత మిత్ర గోళ్ళ భూపతిరావుకు ప్రతిష్టాత్మక ఎన్.ఎస్.పి.ఎస్ 2025 ప్రశంసా పత్రం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన హరతి మిత్ర గోళ్ళ భూపతిరావుకు ప్రతిష్టాత్మక ఎన్ ఎస్ పి ఎస్2025 ప్రశంసా పత్రం లభించింది. ఐ టి డి ఏ లో సెరికల్చర్ ఆఫీసర్ గా చేసి రిటైర్మెంట్ అయిన తర్వాత భద్రాచలం గ్రీన్ భద్రాద్రి ద్వారా ఎన్నో రకాల మొక్కలు వేయించడం జరిగినది. అలాగే భద్రాచలం గవర్నమెంట్ ఆఫీసులలో ఏ ఎస్పీ ఆఫీసు, ఎమ్మార్వో ఆఫీస్, ఏపీఆర్జేసీ స్కూల్, పలు రకాల గవర్నమెంట్ మరియు ప్రైవేటు సంస్థలలో మొక్కలు వేసే ముందు ఈయన యొక్క సలహాలు తీసుకొని నాటేవారు. ఈ విధంగా ఈయన చేస్తున్నటువంటి పలు మొక్కల కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి అనేక కార్యక్రమాలలో పాల్గొనేవారు. దీని నిమిత్తం ఈరోజు ఎన్ ఎస్ పి ఎస్ 2025 ప్రశంసా పత్రం లభించింది. పట్టణ ప్రముఖులు లైన్స్ క్లబ్ వారు, రోటరీ క్లబ్ వారు, గ్రీన్ భద్రాద్రి వారు, ఆల్ పెన్షనర్స్ వారు, అందరూ ప్రశంసించడం జరిగినది.





## శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శ్రీశ్రీశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానం కొయ్యలగూడెం నందు హైదరాబాద్ టు విజయవాడ జాతీయ రహదారి ఎన్ ఎచ్ 65 కీ ఆనుకొని ఉన్న అతి ప్రాచీనమైన ఆలయం దుక్రవారం రోజు కొయ్యలగూడెం గ్రామం పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ స్వయంబు వరసిద్ధి వినాయక దేవస్థానము నందు అనేక దాతలతో వచ్చిన విరాళాలుతో దేవస్థానము నందు మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానం స్వామి వారి మహాప్రసాదము లడ్డు వేలం పాటలో వేయడం జరిగింది దానిని బి ఆర్ ఎస్ ఎల్లంబాయి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ కంకల కృష్ణ రూపాయలు : 28016/- కు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు వారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పన్నాల శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు మారగోని దేవేందర్ గౌడ్, సామిడి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వంగరి రవీందర్ కోశాధికారి పిల్లలు మరి సాయికుమార్, సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి ప్రదీప్ రెడ్డి, ఆకిటి నవీన్ రెడ్డి వినుకొండ సత్యనారాయణ కొయ్యడ లింగం గౌడ్ పున్న సురేష్, దీకొండ సైదులు రిక్కల మహేందర్ రెడ్డి నల్లంకి శేఖర్ గౌడ్ ,గట్టు సాయి సుందర్ గ్రామ ప్రజలతో పాటు తదిరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్ ),కోరుట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సోదరుడు కవంపల్లి రాజేశం ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శు క్రవారం రోజున కరీంనగర్ లో జరిగిన ద్వాదశ దినకర్మ లో పాల్గొని పుష్పాంజలి ఘటించారు అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణను పరామర్శించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం30 ఆగస్టు 2025



# మరమ్మతులు చేయాలి

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 29)ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. శుక్రవారం సాయంత్రం మెదక్ అదనపు కలెక్టర్ మెంచు నగేష్ నార్సింగి - పెద్ద శంకరం పేట ప్రధాన రహదారిలో అర్కేల గ్రామానికి వెళ్లే రహదారిని .. పాపన్నపేట బారా ఖానాల వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. త్వరగా మరమ్మతులు చేపట్టి రోడ్డును పునరుద్ధరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆర్అండ్ బీ ఏఈ రవికుమార్,తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ జాతీయ క్రీడా దినోత్సవం



ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అండ్ మోడల్ స్కూల్లో లో జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు.. ఆగష్టు 29 న ప్రతి సంవత్సరం మేజర్ ధ్యాన్ చందు పుట్టినరోజు సందర్భంగా మోడల్ స్కూల్ లో స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్ చేసుకున్నాం విద్యార్థిని విద్యార్థులతో ఆటలు ఆడిపించాం ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు అందరు ఉత్సాహంగా సంబారాలు జరుపుకున్నాం ఈ కార్యాక్రమం లో ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్యాల రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# రెడ్డి స్టేట్ లో కుంకుమార్చన

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని రెడ్డి స్టేట్ లో గణేశుడికి కాలనీ మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయురారోగ్యాలతో పాడిపంటలతో అందరూ చల్లగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుని మొక్కలు చెల్లించుకున్నారు .ఈ కార్యక్రమంలో పాతూరి మంజుల, పడిగెల జయమ్మ, పాతూరి లలిత, పడిగెల రాజవ్వ, పాతూరి కవిత, పడిగెల మేఘమాల ,పాతూరి మాధురిరెడ్డి, పాతూరి సప్నారెడ్డి ,శ్వేతా రెడ్డి పడిగెల,రమ్య రెడ్డి, కీర్తి ప్రియా రెడ్డి, పదిగేల యువిక్ష రెడ్డి, అన్నపూర్ణ . తదితరులు పాల్గొన్నారు




# విద్యారంగ సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అన్నారు శుక్రవారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగా దాసగాని సుమ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు అంతేకాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఎన్నిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్సు కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు విద్యార్థులకు సొంత భవనలు లేకపోవడంతో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారూ.అనంతరం నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు ఏ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు యాకన్నా రాథోడ్, జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య మండల నాయకులు మురళి కృష్ణ, అరవింద్,రాకేష్, సాగర్, అరవింద్, నివేదిక,పూజిత,ఆనంద్,అఖిల్,శ్రీధర్,సాయి,సతీష్ తదితరులు పాల్గొన్నారు



# రామన్న అంటే బండ నాగారం గ్రామానికి ఓ ధైర్యం....

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేటమండలంలోని, బండనాగారం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన మానేపల్లి భూదవ్వ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, యాభై కిలోల బియ్యన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని, ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని తెలియజేశారు. రానున్న రోజుల్లో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరేళ్ళ భాస్కర్,జంగిలి స్వామి,ఆముదల సుధాకర్ రెడ్డి,ఎల్లా చంద్రారెడ్డి ఇజ్జగిరి కరుణాకర్,ఇజ్జగిరి నరేష్, సావదు లక్ష్మారెడ్డి,మానేపల్లి దేవయ్య, యాదయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, భూమయ్య, బలరాం, రాములు,నర్సింహులు, ప్రభాకర్, కుంచం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# తాలి పేరు మధ్యతర ప్రాజెక్టులో వరద ఉధృతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలి పేరు మధ్యతర ప్రాజెక్టులో వరద ఉధృతి భారీగా పెరుగుతోంది. జలాశయం ఎగువన ఛత్తీస్గఢ్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు గురువారం భారీ గా వరద నీరు వచ్చి చేరుతోంది.ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తి ఉంచి దాదాపు 44 వేల క్యూసెక్కుల మేర వరద నీటిని దిగువ కు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో వరద పరిస్థితిని డీఈ తిరుపతి, ఏఈ సంపత్ పర్యవేక్షిస్తున్నారు. మరియు ప్రాజెక్టులో పనిచేస్తున్న సిబ్బందిని అప్రమత్తం చేశారు. మరియు 43 అడుగుల చేరిన గోదారి మొదటి ప్రమాద హెచ్చరిక విడుదల చేసిన అధికారులు.



# కోలాన్ గూడలో.. పొంచి ఉన్న ప్రమాదం...

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 29:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఒక కౌలుకు తీసుకొని రైతు వ్యవసాయం చేస్తున్న పొలంలో.. ట్రాన్స్ఫారం ఉండడం మరియు కరెంటు తీగలు కిందికి ఉండడంతో భయాందోళనలతో.. రైతు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు వేడుకోవడం జరుగుతుంది మరియు అక్కడ ఏవైతే ట్రాన్స్ఫారం మరియు ఆ కరెంటు స్తంభాలకు ఉన్న వైర్లు కిందికి అయితే ఉన్నాయో అవన్నీ తొలగించే ప్రయత్నం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు లేనియెడల... పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతు తెలియజేయడం జరిగింది గ్రామస్తులు సైతం ఇలాంటివి తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు



# ప్రభుత్వాలు మారినా మారని వెల్దుర్తి మెదక్ రోడ్డు

## బిజెపి రాష్ట్ర మాజీకార్యవర్గ సభ్యుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ 29 08 2025మెదక్ జిల్లా వెల్దుర్తి 1983 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఉప్పులింగాపూర్ బ్రిడ్జ్ ను కాంగ్రెస్ టిఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా ఈ బ్రిడ్జ్ఏర్పాటు మరమ్మత్తుచేయలేకపోయారు అని అన్నారుకాంగ్రెస్ అగ్ర నాయకులు త్వరలోనే ఈ బ్రిడ్జ్ ను రోడ్డు వెడల్పును శంకుస్థాపు చేసి తీరుతామని ప్రకటనలు తప్ప చేసింది ఏమీ లేదు అని అన్నారు అధికారులకు ఇప్పటికైనా తక్షణమే రోడ్డు వెడల్పు మరియు బ్రిడ్జిలు ఏర్పాటు చేయకపోతే భారతీయ జనతా పార్టీ వెల్దుర్తి నుండి మెదక్ కలెక్టరేట్ వరకు వెల్దుర్తి మండలఅన్ని గ్రామ ప్రజలు పాదయాత్రగా వచ్చి కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు మరియు వెల్దుర్తి గ్రామంలో పెంకుటిల్లు మురికి కాలువలు పూర్తిగా నాశనం అయ్యాయి అధికారులు మాత్రం తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు రైతులు పంట పొలాలు రోడ్లు మొత్తం వర్షాలకారంగా పూర్తిగా ధ్వంసం అయ్యాయని పంట బీమా ఫసల్ బీమా యోజన కింద నష్ట పరిహారం చెల్లించాలని మరియు పూరి గుడిసెలు ఉన్న వ్యక్తులకు పెంగుటిల్లున్న వ్యక్తులకు అధికారులు తనిఖీ చేసి అర్హులైన వ్యక్తులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వెల్దుర్తి గ్రామానికి 71 ఇందిరమ్మ ఇండ్లను మంజూరయ్యాయి కానీ అందులో 30% మందే ఇంటి నిర్మాణను చేపట్టారు ఈ 70% ఉన్న పూరి గుడిసెలు పెంకుటిల్లులు వ్యక్తులకు కేటాయించాలని వెల్దుర్తి మండల బిజెపి శాఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్ బాలా గౌడ్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండలో కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణం వేగవంతం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:29నల్లగొండలో కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణం వేగవంతంగ్రౌండ్ ఫ్లోర్ ఈ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలుమొత్తం కలెక్టరేట్ వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తవ్వాలి82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తుల ఆధునిక భవనంకలెక్టర్ అదనపు కలెక్టర్లు మంత్రి ఛాంబర్లతో ప్రత్యేక సదుపాయాలుఫాల్ సీలింగ్ ఎల్ఈడి స్క్రీన్లతో ఆధునిక మీటింగ్ హాల్ ఏర్పాటుపాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలన్న మంత్రి ఆదేశండిఈఓ డిఎంహెచ్ఓ కార్యాలయాలు కొత్త భవనానికి తరలింపుభవన నిర్మాణ నాణ్యతపై కాంట్రాక్టర్కు స్పష్టమైన హెచ్చరికబ్రహ్మంగారి గుట్ట లతీఫ్ సాబ్ దర్గా ఘాట్ రోడ్ల పనులు కూడా సమీక్షఇప్పటివరకు 5 కిలోమీటర్ల ఘాట్ రోడ్డు పూర్తయిందని అధికారులు నివేదికమిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలు.

# గణపతి హెూమం



ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్ ),కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు, గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు.అనంతరం త్రిశక్తి మాతకు అభిషేకాలు పూజలు నిర్వహించారు. హెూమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ హెూమంలో ఆధిక సంఖ్యలో మహిళలు, భక్తులు,గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, కార్యకర్తలు గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, కార్తీక్, రాం చరణ్, ప్రవీణ్, నరేందర్, అనిల్, సంతోష్, వినయ్, విశ్వతేజ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక.



మంగపేట // ప్రజాగొంతుక//ములుగు జిల్లా, మంగపేట మండలం, అంబేద్కర్ భవనంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ ఐలయ్య, బి నాగరాజు, జె బి రాజు, ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగినది మండల కమిటీ అధ్యక్షులుగా గుగ్గిళ్ళ సురేష్ ప్రధాన కార్యదర్శిగా జాన్ పట్ల జయరాజు ఉపాధ్యక్షులుగా గాదె శ్రీనివాసచారి బీసీ హైదర్ భుట్టో మైనార్టీ పూనం రాములు ఎస్టీ పూసల నరసింహారావు ఎల్ పి సారయ్య కార్యదర్శులుగా దూలగొండ సాంబశివరావు గోనె నాగేష్ కళల రాంబాబు కొమరం రవికుమార్ జాడి రాంబాబు ప్రచార కార్యదర్శులుగా మూగల రాము వంకాయల నాగేశ్వరరావు ఎర్రవల్ల సతీష్ గడ్డం ప్రశాంత్ చెన్నూరు సాంబయ్య, కోశాధికారిగా యాసం హరీష్ ను అనుకోవడం జరిగిందిము వంకాయల నాగేశ్వరరావు ఎర్రవల్ల సతీష్ గడ్డం ప్రశాంత్ చెన్నూరు సాంబయ్య, కోశాధికారిగా యాసం హరీష్ ను ఏనుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబెద్కర్ అభిమానులు అభ్యుద్దయ నాయకులు పాల్గొన్నారు